వసంత కుసుమాకరము

మధుమేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యాధులు, పక్షవాతము, నరముల బలహీనత, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది. 1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. FRIDAY, 10-3-1944 No. 286

గోస్రిస్, లిమిటెడ్.

ఎర్నాకులం (కొచ్చిన్ స్టేట్)

మేనేజింగ్ డైరెక్టరు, శ్రీ కేరళవర్మ, ఎం.ఏ., ఆర్.ఏ., కొచ్చిన్ యువరాజు.

ఇనపస్కూర్లు, తీగమేకులు, ఏటవ, సింహాంమార్కు మెరుగుకాగితములు, యెమెరీపేపరు, గుడ్డ, దేశీయబిరడాలు, వాహన కొబ్బరినూనెలు, టాయిలెట్ పౌడర్లు, సబ్బులు, తెల్లపుకత్తులు, రుచ్చవలు దొరకును.

వివరములకు:— వారణాశి పట్టాభిసీతారామయ్య,

ఆంధ్రతిల్లాంన్నిటికీ, నైతాంతోమినియనులకు, విజినెస్ అర్లనైజరు, గోస్రిస్ లిమిటెడ్, గాంధినగర్, బెజవాడ.

కస్తూరిబాయి స్మారకనిధి

75 లక్షలు సమకూర్చుటకు సన్నాహములు

భారతప్రజకు నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 8: 'కస్తూరిబాయి గాంధీ జాతీయ స్మారక నిధి' అను పేరుతో ఒక నిధిని సమకూర్చి, దాని భారతదేశములోని స్త్రీల యోగక్షేమముల కొరకును, విద్యాభివృద్ధికిని ఖర్చుపెట్టుటకై గాంధీగారికి వారి 75-వ జన్మదినోత్సవమునాడు సమర్పింపవలెనని పండిత మదనమోహన మాలవ్యాగారి నాయకత్వమున నలభైమంది సుప్రసిద్ధ నాయకులు నేడొక విజ్ఞప్తిని ప్రకటించినారు.

అక్టోబరు 2 నాటికి గాంధీజీకి 75వ ఏడు వచ్చుచున్నది. కావున దానిని జ్ఞాపక పరచుటకు 75 లక్షలకు తక్కువకాని విరాళములను ఈనిధికి పోసుచేయవలెనని వారు సంకల్పించియున్నారు. ఈ నిధిని వసూలు చేయుటకును, తరువాత దానిని జాగ్రత్తగా భద్రపరచుటకును ఈ క్రింది వారు కార్యకర్తలుగా నియమింపబడినారు. వీరే సదరు నిధికి ధర్మకర్తలుగా కూడ వ్యవహరింతురు:- సర్ యస్. రాధాకృష్ణన్, జి. డి. బిర్లా, సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసు, సి. రాజగోపాలాచారి, డా. కె యస్. కృష్ణూ, జె. ఆర్. డి. తాతా, కస్తూరిభాయి లాల్ భాయి, సరోజినీ నాయుడు, విఠల్ దాసు ఠాకర్సేసతి, డా. జకీర్ హుసేను, కె. యం. మున్షీ, ఎ. వి. తక్కర్, దేవదాసు గాంధీ, శాంతికుమార్ నరోత్తమ మొరార్జీ గార్లు. ఈ కమిటీకి కార్యదర్శి ఎ. వి. తక్కరు గారు.

ఈ నిధి రాగల అక్టోబరు 2-వ తేదీ నాడు గాంధీగారికి సమర్పింపబడును. ఆ నాటికి గాంధీగారు విడుదలై యుందురనియు, అప్పుడు ఈ కమిటీకి వారే ఛైర్మనుగా నుండుటకు వీలుపడవచ్చుననియు, ఒక వేళ దురదృష్టవశాత్తు అట్లు జరుగని యెడల వారు విడుదలై వచ్చువరకును ఒక తాత్కాలికపు ఛైర్మనును కమిటీవారే నియమింతురనియు ఈ పెద్దలు తమ విజ్ఞప్తిలో నెల్లడించినారు.

2 వ పేజీ చూడుడు

సమష్టివ్యవసాయం

నేడ్యంలో సహకారోద్యమం

ప్రభుత్వ పరిశోధన సంఘ సంకల్పం

న్యూఢిల్లీ, మార్చి 8:— పొలంలేని రైతులకు భూములు నిచ్చి సాగు చేయించడానికి, ఇతరత్ర సహకార పద్ధతులపై వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఇంపీరియల్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్ (ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన సంఘం) ధనసహాయం చేయడానికి అంగీకరించినది.

బరోడాలో ఒక స్కీము అమలు జరుగవచ్చును. దాని వివరమిది. కొన్ని గ్రామాలలో భూములన్నీ వడ్డీ వ్యాపారుల హస్తగతమైనవి. ఆ భూములను తిరిగి ప్రభుత్వం కొనగోలుచేసి, వాటిని అంతకుముందు సాగుచేస్తూవచ్చిన రైతులకు ఇస్తుంది. ఒక గ్రామంలో ఒకచోటవుండే పొలములనన్నిటినీ కలిపి సాగుచేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

మరొక గ్రామంలో పొలమంతా గవర్నమెంట్ వ్యవసాయక్షేత్రంగా పరిగణింపబడుతుంది. కర్షకులు కార్మికులవలె పొలంలో పనిచేస్తారు. క్షేత్రంలోని ఫలసాయం పంపకంలో క్షేత్రం పోనుకయ్యే వ్యయం పోను మిగులుటలో కర్షకులకు భాగం వుంటుంది.

మరొక గ్రామంలో సమష్టి వ్యవసాయ ప్రయత్నం జరుగుతుంది.

ఇంకొక గ్రామంలో సహకార పద్ధతిపై వ్యవసాయం జరుగుతుంది. (అ. ప్రె.)

కలకత్తాలో అగ్నిప్రమాదం

28 మంది మరణం

కలకత్తా, మార్చి 8: ఇవాళ మధ్యాహ్నం కలకత్తా దక్షిణ ప్రాంతంలో ఒకచోట అగ్నిప్రమాదం జరిగింది. దాని ఫలితంగా 28 మంది కాలిపాయ్యారు. ఇందు స్త్రీలు, పిల్లలూగూడా వున్నారు. గాయపడ్డ అరడజనుమందిని ఆసుపత్రికి జేరవేశారు. 12 గుడిసెలు అంటుకున్నాయి. అగ్నిమాపక యంత్రాలువచ్చి మాటుమంటల్లో మంటలను ఆర్పవలిగినయి. 9 గుడిసెలు నాశనమైనయి.

ఉత్తర ప్రాంతంలో ఒక అంకెసుగల గిడ్డంగి ఒకటి 500 ప్రత్తిబేళ్లతో సహా తగలబడిపోయింది. మంటలు అరగంటలో ఆర్పేశారు. నష్టపెంతో తెలియదు.

బ్రిటన్‌కు భా॥ పారిశ్రామిక రాయబారవర్గం

పంపుటకు ఇండియా ప్రభుత్వ నిర్ణయం

సప్లయిశాఖాసభ్యులు సర్ రామస్వామి మొదలియార్ కూడా వెళ్లవచ్చును

న్యూఢిల్లీ, మార్చి 8:— సర్ రామస్వామి ముదలియార్ గారు 11 గురు దేశీయ పారిశ్రామికులతో కలసి ఇంగ్లండు, అమెరికా దేశాలలో 3 మాసములు పర్యటనంచేసి వస్తారని తెలియవచ్చినది. వీరు ఇక 6 వారముల వ్యవధిలో ప్రయాణం చేయవచ్చును.

ముదలియార్ గారి కూటంలో ముస్లిములు చాలమంది వున్నట్లు వినికిడి.

ఇండియాలో ఇండస్ట్రియల్ కమిషన్ (పారిశ్రామిక విచారణసంఘం) ఏర్పాటు కావలెనని ప్రభుత్వం తాత్కాలికంగా నిశ్చయించినట్లు తెలుస్తున్నది. స్థానికంగా చిన్న పరిశ్రమలను స్థాపించడం, ఎగుమతి దిగుమతుల పద్ధతి, పరిశ్రమల యాజమాన్యంలో ప్రభుత్వపు, పెట్టుబడిదార్ల భాగం ఇత్యాదివిషయములపై మూడునెలల కొక పర్యాయం కమిషన్ నివేదికను తయారు చేయవలెను. సంవత్సరంలోగా పూర్తినివేదికను కమిషన్ సిద్ధంచేయవలెను.

ఆ కమిషనులో ఇంగ్లండు, అమెరికాలకు ప్రయాణమవుతున్నవారు సభ్యులుగా వుంటారని అంటున్నారు. పరిశ్రమలపై ప్రభుత్వానికి అడ్వైజరుగా వున్న అధికారి కమిషన్ అధ్యక్షుడు కావచ్చును.

సర్ షణ్ముగం చెట్టిగారు

సర్ ఆర్. కె. షణ్ముగం చెట్టిగారిని, ఇంగ్లాండు పోనున్న భారతీయ పరిశ్రమిక ప్రతినిధివర్గ సభ్యులుగ నుండమని ప్రభుత్వం వారు ఆహ్వానించినట్లు తెలియుచున్నది.

పారిశ్రామికుల ప్రణాళిక

లండన్‌లో కలకలం: రాయిస్టుల వ్యతిరేకప్రచారం

(ప్రత్యేక్ష విలేఖరి)

లండను, మార్చి 8:— భారత పారిశ్రామికుల పంచవర్ష ప్రణాళిక లండనులో చర్చనీయాంశమైనది. ఇక్కడి పారిశ్రామిక వర్గములు చాల శ్రద్ధతో ప్రణాళికను పరిశీలించిరి. పెద్దలు చాలమంది ప్రణాళికను ప్రశంసిస్తూ యూనైటెడ్ ప్రెసు విలేఖరితో చెప్పిరి. ప్రణాళిక వివరములకై ఇండియాకు వారు వ్రాసివున్నారు. బ్రిటిషు సహకారమును ప్రణాళిక కొనసాగేటందుకు ఈయదగిన ఉత్తమోత్తమ మార్గమేది? అని వారు ఆలోచన చేస్తున్నారు.

'రేనాల్డ్స్ న్యూస్'లో ఆ పత్రిక బొంబాయి విలేఖరి తన్మంకర్ జె. ఆర్. డి. తాతాను సందర్శించి పంపిన పూర్తి వివరములను ప్రకటించినది.

ఇదిట్లావుండగా, కొందరు ప్రచారకులు ముఖ్యముగా రాయిస్టులు ప్రణాళికను ఖండిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. గాంధీని విడుదల చేయించడానికి ఎత్తిన ఎత్తుగా ప్రణాళిక సూచనను వర్ణిస్తూ ఎ. కె. పిళ్ళై మాటలాడుతున్నాడు.

నేడు 'హైమ్సు' పత్రికలో దాని ఢిల్లీ విలేఖరి పంపిన సందేశం ప్రకటితమైనది అందులో ప్రణాళికపై విమర్శలు, ఖండనలు అతిశయోక్తి అలంకారములతో కూడి వున్నవి. మస్లీములు, మైనారిటీలు, 'భారత వ్యవసాయ రక్షకులు' (భూస్వాములు) ప్రణాళికను విరోధిస్తున్నారనీ, దేశంలోని రాజకీయ, ఆర్థిక పరిస్థితుల పరికించగా ప్రణాళిక ఆచరణయోగ్యం కాదనీ ఆ సందేశం తాత్పర్యం. భారతపారిశ్రామికుల ప్రణాళిక సవ్యంగా లేదని ఇండియా ప్రభుత్వ ఆర్థిక సభ్యుడు సర్ జెరిమి రైస్‌మన్ చేసిన సూచనను నమోదుపరచి, పారిశ్రామికుల ప్రణాళిక కంటె, ఇండియా ప్రభుత్వ సూచనలే మెరుగైనవి అన్న అభిప్రాయాన్ని 'హైమ్సు' విలేఖరి సందేశం బలపరచింది. పారిశ్రామికుల ప్రణాళిక అమలు జరగడం అయ్యే పనికాదని సందేశం తెలియజేసింది.

ఇండియాలో అధిక చలామణిపై 'ఈవినింగ్ స్టాండర్డు' లో ఈ విధింగా వ్యాఖ్యానించారు. "ఇండియాలో బంగారు ఆమ్మకం అధిక చలామణిని అరికట్టుతున్నది. బ్రిటను రూప్యబుణనిధి ద్వారా యుద్ధావసరములను ఇంకను కొనుగోలు చేయవచ్చును."

రష్యాకు ఫిన్లండు ప్రభుత్వపు జవాబు

రాయబారాలు ఇంకా జరుగుతాయి

స్టాకహోం, మార్చి 9: స్వీడెనులోని డాగెను నిహిటరు అనుపత్రిక యిట్లు వ్రాయుచున్నది: ఫిన్లండుకు రష్యా తెలియజేసిన మరతులకు ప్రత్యుత్తరమును స్వీడెను ప్రభుతంద్వారా రష్యాకు ఫిన్లండు బుధవారంనాడు అందజేసెను. రష్యాప్రభుత్వం సూచించిన మరతులకు కొన్ని ఆక్షేపణలను తెలియజేసినప్పటికీ, రష్యా ఫిన్లండులకు రాయబారాలు ఇంకా సాగుచుండుటకు వీలుగానే ఫిన్లండు ప్రభుత్వ ప్రత్యుత్తరము ఉన్నది.

నేటాలు భారతీయులు

కేప్‌టౌన్, మార్చి 7:— 1927 సంవత్సర కేప్‌టౌన్ ఒడంబడిక యందలి భారతీయులఅభివృద్ధికిసంబంధించిన క్లాజును ముందు ముందు అమలు జరుపుటను గూర్చి సిఫారసు చేయుటకుగాను ప్రభుత్వమువారు ఒక కమిషనును ఏర్పాటు చేసిరి.

అధికారుల ఆరోపణలకు గాంధీజీ సమాధానము

"బేషరతుగా విడుదల చేయాలి, లేదా విచారణ జరిపించాలి"

ఏ నేర కారణములచేత గాంధిమహాత్ముడు నిర్బంధవాసములో నుంచబడెనో తెలియజేయుచు ఇండియా గవర్నమెంటువారు గాంధిజీకి ఒకలేఖను అందజేసిరని తెలియుచున్నది.

ఇటువంటిలేఖలే కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులకు కూడా అందజేయబడి యుండవచ్చునని అలహాబాదువిలేఖరి వ్రాస్తున్నాడు.

ఇండియా గవర్నమెంటువారి క్రొత్త నిబంధనల ప్రకారంగా, యీ నిర్బంధితుల విషయమై కొంత పునర్విమర్శ జరుగదలదు. అందువల్ల యీ నాయకులు కొంత ఆత్మపరిశోధనచేసికొనుటకున్నూ, 1942, సం॥ ఆగస్టుమాసంలో కాంగ్రెసువారుచేసిన తీర్మానమును ఉపసంహరించుకొనుటకును అవకాశమివ్వబడును.

గాంధిమహాత్ముడు మాత్రము తనమీద ఆరోపింపబడిన నేరమును అంగీకరించునని గాని, ఆగస్టుమాస తీర్మానమును ఉపసంహరించుకొంటాడనిగాని సూచన లేవియు లేవు.

ఈనేరారోపణలన్ను గాంధీజీ ఖండిస్తున్నాడు

తనమీద గవర్నమెంటువారు ఆరోపించిన నేరములనన్నియు నిరాధారవిషయములని ఖండిస్తూ అనేక పుటలకు విస్తరించిన పెద్ద ప్రత్యుత్తరమును గాంధీజీ వ్రాసెనని తెలియుచున్నది. అంతేగాక, ప్రభుత్వమువారితో తాను పరస్పరము సంప్రదించవలననియే సదా కోరుచుంటిననియు, అట్టి సంప్రదింపులు జరిగియుండినయెడల; ఆ సంప్రదింపులు జయప్రదమై మంచి ఫలితము ఉండెడిదనియు గాంధీజీ వాదమైయున్నది.

దేశములో ఒక ఉద్యమమును ప్రారంభించుటకు అవకాశమే కాంగ్రెసుకులేదనియు, యుద్ధసహాయ కార్యములను కాంగ్రెసువారు ఆటంకపరచుచున్నారనేమాట అసత్యమనియు గాంధీజీ తన ప్రత్యుత్తరములో నొక్కి వక్కాణించెను. ఆ విషయం అఖిలభారత కాంగ్రెసుకమిటీవారి తీర్మానాలలోని ఒక తీర్మానమందు స్పష్టీకరించబడి కూడా ఉన్నది.

కాబట్టి యిట్టి పరిస్థితులలో తన నిర్బంధవాసము ఏ మాత్రమూ న్యాయసమ్మతము కాదనియు, తనను నిర్బంధం లేకుండా విడుదల చేయవలసినదనియు,, లేదా తన కేసు న్యాయవిచారణ చేయవలసినదనియు, గాంధీజీ కోరెను.

ప్రభుత్వమువారు గాంధీజీ మీద యీ క్రింది విధంగా నేరారోపణ చేసారు. గవర్నమెంటువారి యుద్ధకార్యములకు ప్రతికూలమైన ప్రజాబాహుళ్యమైన ఒక ఉద్యమమును ప్రారంభించుటకు అఖిలభారత కాంగ్రెసు కమిటీకి గాంధీజీ అధికారమొసంగెననియు, దేశంలోని ప్రజాశాంతిభద్రతలకు ఆవిధంగా భంగకలుగజేసెననియు ప్రభుత్వంవారు ఆయనమీద నేరారోపణ చేశారు. గాంధీజీ తన ప్రత్యుత్తరమును బొంబాయి గవర్నమెంటు హోము సెక్రటరీకి అందజేయవలసిందని గాంధీజీని గవర్నమెంటువారు కోరిరి. (బొంబయి క్రానికల్)

బర్మారంగము

అమెరికనులు ముందుకు పోయిరి

న్యూఢిల్లీ, మార్చి 9:— ఉత్తరబర్మా వాల్వాబమ్ ప్రాంతంలో అమెరికనులు ముందుకుపోయి తమస్థానములనెక్కువచేసికొనిరి. 6 వ తేదీ రాత్రి శత్రువు తప్పించుకొన ప్రయత్నించాడు కాని, సాధ్యపడలేదు. 22 వ చీనాసేన నిన్నుఖూను ఆక్రమించెను. ఇప్పటికి హాక్‌వాంగ్‌లోయ పోరాటంలో 2309 జపానుసైనికులు చచ్చిరి అని జనరల్ స్టిల్‌వెల్ కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. (అ. ప్రె.)

క్రివాయిరోగ్‌వద్దనాజీఓటమి

ఉత్తరమున నార్వావద్ద భీకరపోరాటం

టార్నాపోలురంగంలో రష్యనువిజయం

బర్లిను, మార్చి 8: "క్రివాయిరోగ్‌కు దక్షిణంగాఉన్న జర్మను సైనికశ్రేణులను భేదించుకొని రష్యనుసేనలు ముందుకు పోయెను" అని నేటి జర్మన్ ప్రకటన తెల్పుచున్నది.

మాస్కో, మార్చి 8:— టార్నాపోలు ప్రాంతంలోని ఒకముఖ్య పట్టణమగు పోడ్వోలోచిస్కు అను రైలుస్టేషనును రష్యనుసేనలు పట్టుకొనెనని రష్యను ప్రభుత్వం ప్రకటించింది. ఇదిగాక కామెనెట్సు పోడోల్స్కు ప్రాంతంలోని ముఖ్యపట్టణము నొకదానిని, బెర్ను ఆస్ట్రోవు అను పట్టణమును కూడా రష్యనుసేనలు ఆక్రమించెను.

బగ్గునది ఎగువప్రాంతంలో ఆ నదీతీరమందున్న స్టరయాసిన్యావా అను పట్టణము రష్యనుల వశమైనది. ప్రోస్కూరోవ్ అను పెద్ద రైల్వేజంక్షనుకు సమీపంలో నూటిగా తూర్పుదిశను రష్యనుసేనలిప్పుడు చేరియున్నవి. జ్మెరింకా అనే మరొక పెద్ద రైల్వేజంక్షనుకు వాయవ్యంగా 40 మైళ్ల దూరంలో రష్యనుసేన లున్నవి.

ఒక రష్యనుసేన హోరిన్ నదివద్దనుంచి ముందుకుపోవుచున్నది. మరొక రష్యనుసేన టార్నాపోలుమీదకు పోవుచున్నది.

ఇప్పుడు ఒడెస్సానుంచి లోవ్ వరకు పోయే పెద్ద రైలుమార్గం మీద టార్నాపోలు జంక్షనుకూ, ప్రోస్కూరోవ్ జంక్షనుకు మధ్య యుద్ధం అతితీవ్రంగా జరుగుతోంది. ప్రోస్కూరోవ్ అనే రైలుజంక్షనుకు వాయవ్యంగా 11 మైళ్ల దూరములోను చెర్ని ఆస్ట్రోవు అను పట్టణము రష్యనుల వశమైనది.

స్టారోకోన్‌స్టాంటినోక్ అనే పట్టణము చుట్టును రష్యను సేనలు ముట్టడించి ఆ పట్టణ పరిసరములలో ఇప్పుడు పోరాడుచున్నవి. ఈ పట్టణం ప్రోస్కూరోవ్ జంక్షనుకు 25 మైళ్లు ఉత్తరంగా ఉంది.

నార్వానదీతీర యుద్ధము

ఉత్తర రష్యా రంగములో ఎస్టోనియా రాజ్య సరిహద్దులవద్దనున్న నార్వా నదీ పశ్చిమతీరమునకు రష్యను సేనలు చేరి అచటినుండి జర్మనులను వెడలగొట్టుటకు విశ్వప్రయత్నము చేయుచున్నవి. అచటనే ఫిన్లండు సముద్రతీరమువద్దకు రష్యనుసేనలు చేరవలెనని ప్రయత్నించుచున్నవి. అచటనే విమాన యుద్ధములు అతిభీకరంగా జరుగుతున్నాయి.

నిన్నటి దినము రష్యాలోని అన్ని రంగాలలోను జర్మనుల తాలూకు 71 టాంకులు 98 విమానాలు ధ్వంసమైనవి.

పోలెండుకు సోవియటు సమాధానం

చర్చిలు ద్వారా స్టాలినుకు కొత్త సూచనలు

లండను, మార్చి 8:— క్రొత్తగా గావించిన ప్రతిపాదనలకు స్టాలిన్ సమాధానంయొక్క సారాంశం బ్రిటిషుప్రభుత్వం ద్వారా పోలిషు ప్రభుత్వానికి అందజేయబడింది. పోలిషు ప్రభుత్వం పరిస్థితులను పర్యాలోచన చెయ్యటానికి ఇవాళ సమావేశమైంది. పోలండుకు సోవియట్ రష్యాకు స్పష్టమైన సరిహద్దు కర్జనులైనను అనుసరించేవుండి తీరాలనీ, ఇప్పుడున్న రీతిన పోలిషు ప్రభుత్వంతో రాజీ జరపటానికి రష్యాకు ఇష్టంలేదని ఆ సమాధాన సారాంశమై యుంటుందనుకుంటున్నారు. కర్జనలైనకు తూర్పుగా విల్నా, లోవ్ సహితంగా పోలిషుప్రభుత్వ సరిహద్దులోకి వచ్చేట్లు తాత్కాలికంగా ఒక పొలి మేరను ఏర్పరచుకోవాలని చర్చిలు ప్రధాని ద్వారా స్టాలిన్‌కు పోలండు కొత్తగా ప్రతిపాదనలు అందజేసింది. శాశ్వతమైన పరిష్కారం పోలండు విముక్తి జరిగిన తర్వాత చేసుకోవచ్చుననిగూడా తెలిపింది.

ఇండియా చీఫ్ ఆఫ్‌స్టాఫ్ నియామకం

లండను, మార్చి 8:— లెఫ్టెనెంటు జనరల్ రిస్వీక్ గారిని ఇండియాలో చీఫ్ ఆఫ్‌స్టాఫ్‌గ నియమించినట్లు యుద్ధకార్యాలయం తెలుపుతోంది. వారి వయస్సు 53.

అఖిలభారత కిసాన్‌సభ

అధ్యక్షులూ, రాష్ట్రేతర ప్రతినిధుల రాక

బెజవాడకు బస్సుప్రయాణాలనిషేధము

బెజవాడ, మార్చి 8: 8 వ అఖిలభారత కిసాన్ మహాసభ ప్రతినిధులు యిక్కడికి అరుదెంచుటకు ప్రారంభించారు. అధ్యక్ష పదవినుండి విరమించే శ్రీ బంకిం ముకర్జి, సర్దార్ పృథ్వీసింగు, శ్రీ బొకారి (సింధు) డా॥ జి. అధికారి, శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాడ్ (కేరళ) గార్లు యిప్పటికే వచ్చియున్నారు. పంజాబ్, ఒరిస్సా, అస్సాం, బెంగాల్ నుండి ప్రతినిధులు ఇప్పటికే వచ్చారు.

అధ్యక్షుల ఆగమనం

బెజవాడ, మార్చి 9:— సమావేశాధ్యక్షులైన స్వామి సహజానంద సరస్వతిగారు నే డుదయము వాల్తేరు ప్యాసింజరులో వచ్చిరి. ఆహ్వానసంఘాధ్యక్షులైన చలపాని వాసుదేవరావుగారు, సెక్రటరీ నందూరిప్రసాదరావుగారు రాష్ట్ర కిసానుసంఘ అధ్యక్షులైన కడియాల గోపాలరావుగారు, జిల్లా సభాధ్యక్షులైన కె. రాజగోపాలరావుగారు, 10 మంది వలంటీర్లతో కలిసి స్టేషనుకువెళ్లి స్వాగతమిచ్చిరి. అ. భా. కిసానుసంఘ కార్యదర్శి అబ్దుల్ రసూలుగారు, పృథ్వీసింగుగారుకూడ వచ్చితమ చిరమిత్రులైన బులుసు సాంబమూర్తిగారిని శ్రీ సింగుగారు దర్శించిరి. రేపు సెంట్రలు కిసాను కౌన్సిలు సమావేశమవును. కిసాను సభా కార్యాలయము ఇక్కడికి మార్చబడినది.

కృష్ణాజిల్లా ట్రాఫిక్ బోర్డు ఉత్తర్వులు

మచిలీపట్నం, మార్చి 9:— బెజవాడలో జరుగు అఖిలభారతకిసాన్ సభ సందర్భమై బస్‌ప్రయాణంపై కృష్ణా

4 వ పేజీ చూడుడు

"మీరుకూడ ఆ కృశ్చన్‌తత్వం పొందవచ్చును"

కృశ్చెన్ బాలువంటివాళ్లను చాలమందిని మీరు చూసివుంటారు. అనగా, ఆరోగ్యం గాను చురుకుగాను కనపడేవాళ్లు. వారిలో ఆ "క్రూశ్చెన్ తత్వం" యిమిడివుంది. మీరు కూడ ఆవిధంగా వుండవచ్చును. అందులో వున్న రహస్యం యేమనగా, మీ కడుపు శుభ్రంగా వుండుకోవలెను. కాలేయము, మూత్రపిండాలు సక్రమంగా పనిచేసేట్లు వుంచుకోవలెను. ఎట్లా? "కృశ్చెన్ సాల్ట్సు" స్వల్ప నిత్యమోతాదు తీసుకోవటంవల్ల.

రోజుకు పైసా ఖర్చుతో ఆరోగ్యం. అతి సులభమైన ఈ ఆరోగ్యమాత్రాన్ని రోజు అనుసరించండి. మీఉదయకాలపు టీలో గాని, వేడినీళ్లలో గాని ప్రతిరోజు చిటికెడుకృశ్చెన్ వేసికొని త్రాగండి. ఒకవారం తరువాత మీ ఆరోగ్యంలో యెంతో మార్పువచ్చుచుండుటం శరీరంలోని విషపదార్థమంతా బైటికి వెళ్లిపోవును. కృశ్చెన్ పేమిస్టులందరి వద్దను, స్టోరులలోను, బజారులలోను దొరకును.

KRUSCHEN

కృశ్చెన్ "అది చేసేది ఆ నిత్య స్వల్ప మోతాదు."

S. S. S.

ఇప్పుడే

మీవద్ద డబ్బువున్న రోజుల్లో

మీరు

ఆదా చేసికోవలెను.

లేకపోతే

ఇక మీ రెవ్వరు

అభివృద్ధికి రాలేరు.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనండి.

AAS S. S. S. S.

మనవి

ఆంధ్రపత్రిక 1944 సం. క్యాలండర్లు, తోరణ సంకుస్థాపన పంచాంగములు అయిపోయినందున ఇకవాటి ఆర్డరులు పంపలేము.

మేనేజరు,
ఆంధ్ర పత్రిక.

కావలెను

ఒక సెకండరీగ్రేడు టీచరు, ఒక హయ్యర్ గ్రేడు టీచరు కావలెను. పోలోమోపతి మెడికల్‌హాల్, కోటపాడు పోస్టు, చోడవరం, (S.O) విశాఖపట్నంజిల్లా.

యేలము నోటీసు

విజయనగరం యెస్టేటు యిలాకా

చోడవరం బి-తాణాలో చేసిన యీ దిగువ నుదహరించిన గ్రామాదులలోని బంజరు భూములలోని పొగుపాక్కు నజరానాక 29-3-44 తేదీని చోడవరం తాణాఆఫీసు వద్ద బహిరంగంగా యేలం వేయబడును.

కావలయు భోగట్టాకు శ్రీ యెస్టేటు కలెక్టరువారికి గాని, తాణా అమీనుగారికి గాని వ్రాయవలెను.

గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం
(1) తట్టబంద	230 లో	యు 1934-00 శెం
(2) నుడ్డెప	1 లో	యు 800-00 శెం

(సం.) కె.ఎన్. అనంతరామన్,
ఎం.ఏ., ఐ.సి.యస్., యెస్టేటు కలెక్టరు.

టెండరు

మద్రాస్ కార్పొరేషను, మద్రాసు.

సిటిలో కార్పొరేషన్ జంతుశాల

లన్నిటియందున్న యెద్దులకు 1-4-1944 మొదలు ఒక సంవత్సరమువరకు లాయములు కొట్టుటకు కమీషనరుగారిచే రిప్పన్ బిల్డింగులో వారి ఆఫీసునందు 17-3-1944 శుక్రవారము మ॥ 3 గంటలవరకు సీలువేసిన కవర్లలో టెండర్లు తీసుకోబడును. దీనికి ప్రత్యేకరీతి అచ్చు టెండరు ఫారములేదు. ఒక్కొక్క యెద్దుకు లాయము గొట్టుటకు రేటు తెలియపరచుచు టెండరుదారుల తమ టెండర్లను ఉత్తరము మూలముగా పంపుకోవచ్చును. కార్పొరేషన్ ట్రెజరీలో 90% మంది డిపాజిట్టు చెల్లించి సదరు రశీదును టెండరుతో జతపరచి పంపవలెను. అంగీకరింపబడిన టెండరుదారు కంట్రాక్టు విలువ మొత్తములో 5% సగము హామీ చెల్లించి కంట్రాక్టు సక్రమముగా నెరవేర్చుటకు ఒక అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

రిప్పన్ బిల్డింగ్సు
7-3-1944
ఓ. పుల్లారెడ్డి,
కమీషనరు.

టెండరు నోటీసు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా, 1944-45 సంవత్సరమునకు కాకినాడ పోర్టు కస్టర్ జన్సీ బోర్డువారి యీదిగువ నుదహరించిన సామానులు వగైరా సప్లయిచేయుటకుగాను టెండర్లు పిలువబడినవి.

కాకినాడ పోర్టుఆఫీసరువారిదగ్గర టెండరు ఫారములు మరియు సామానుల లిస్టు, ప్రతి అయిటమునుయొక్క ఒక్కొక్కటి కు ఒక రూపాయి చొప్పున కొక్కము పంపించిన దొరకును.

(1) ఇంజనులకు ఉపయోగపడే సామానులు.
(2) "మనిల్లా" లేక "సిసల్" మరియు కొబ్బరితాళ్లు.
(3) లోహపు సామానులు, తదితర సామానులు.
(4) రాళ్లుసిమ్మెంటు.

తదితర వివరములకు కాకినాడ పోర్టు ఆఫీసరువారికి వ్రాసి తెలిసికొనవలెను.

నోటీసు

శ్రీకాకుళం సబుకోర్టులో
E. S. C. os 43/1930
C. S. C. E. P. 80/42.

వాదులు:-పట్నాన నివసించుచున్నవారు.
ప్రతివాదులు:—కన్నేపల్లి కోదండరామశాస్త్రి వగైరా.

ఈనెంబరు డిక్రీ మొత్తం దర్మిలా

పై కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు ప్రతివాది శ్రీ॥ విశాఖపట్నం జిల్లా నర్సన్నపేట ఇలు డి॥ తెలుగు పాలకల్లు హోంగారా మాలుక్ దారి అనే తెలుగర పాలకల్లు చిన్నకోటగారు గ్రామ మొత్తం పెట్టు పల్లం భూములు ఖరీదు నాఖరుగు కోటలు వరకు 1040/-లు పేమెంటు కెల్లి 1400 ఎలలో 1½ వంతు రు 173-5-4 లు పేమెంటు కెల్లి 234 ఎలు పెట్టు పల్లం భూములు (1 శ్రీ॥ ప్రతివాది శ్రీ॥ వంశు) పై కోర్టు వారి వలన తే 22-4-44 ని వేలం కొనబడునని తెలియపరచుచున్నాము.

వికాకోళం, 5-3-44 } (సం) కోనాలప్పారావు, డిక్రీ హోల్డరుతరపున వకీలు.

గంటల పంచాంగం

స్వభాను నం॥ ఫాల్గుణ బ॥ ప్రథమ
1944 నం॥ మార్చి 10 శుక్రవారం

సూ॥ ప్ర పూర్వాహ్ణ, ఉ॥ పూర్వాహ్ణ, వర్జ్యం సా 2-39 ల 4-25 కు.

బు॥ ప్రథమ మార్చి 11 శనివారం

శ్రీ॥ ప్ర సా 7-51 ఉ॥ సా 9-5 వర్జ్యం సా 6-15 ల 8-0 కు.

ఆంధ్రపత్రిక

స్వభానునం॥ ఫాల్గుణ బ॥ ప్రథమ
శుక్రవారము

ఆర్థిక సభ్యుని జవాబు

రాజప్రతినిధి వేవెల్ ప్రభు విదిచరలో చేసిన ఒక మహోపన్యాసంలో 'భారతదేశంలోని ప్రజలను దారిద్ర్యంనించి ఆర్థికసంపన్నతకూ, అనారోగ్యంనించి బలసమృద్ధికీ, అజ్ఞానంనుంచి జ్ఞానాధిక్యతకూ వుద్ధరించాలనీ, ఈ వుద్ధారణ ప్రయత్నం యావత్తూ ఎద్దుబండి నడకతోగాకుండా, మోటారువేగంతో జరగాలనీ' అన్నారు. భారత ప్రభుత్వపు ఆర్థికసభ్యుడు కేంద్ర శాసనసభలో ప్రవేశపెట్టిన ఆయ వ్యయపట్టికను ఈ దృష్టితో పరిశీలించినట్టయితే, రాజప్రతినిధి పై మాటలలో ప్రకటించిన ఉదారాశయాలకున్నూ, వారి అధ్వర్యం క్రింద ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తున్న పరిపాలనా విధానానికిన్నీ ఉత్తర దక్షిణ ధ్రువాలంతదూరం పొడగట్టుకుంది.

యుద్ధకారణంగా భారత ప్రజలపైన మోపబడిన భారం ఇంతింతకాదు. అమెరికా, ఇంగ్లండు దేశాల్లోనే ఎక్కడ గానీ కని, వినె రగనంతగా, జీవితవ్యయం ఈ దేశంలో నూటికి రెండువందరెట్లు, మూడువందలరెట్లు పెరిగిపోయింది. 1938 మొదలుకొని ఈ ఐదు సంవత్సరాలలో నూటికి పాలూ పన్నులు హెచ్చించబడకూనే వున్నవి. అధిక చలామణిని తగ్గించవలెనను మిష క్రింద ప్రజా సామాన్య సుఖధారాలన్నిటిపైన భరించలేనంతటి బరువు మోపబడ్డది. ఈ సంవత్సరం మొత్తం వ్యయంలో నూటికి 80 పాళ్లు దేశరక్షణకుగాను వ్యయపరచబడుతూ వుంది. దేశరక్షణకుగానీ, యుద్ధానికి సంబంధించిన తదితరమైన ఖర్చులకుగానీ చేర్చి మొత్తంమీద రోజుకు రమారమి కోటిరూపాయలు అవలీలగా ఖర్చుచేయబడుతున్నవి. దుస్సహమైన ఇంతటిబరువును మూపులపై మోస్తూ, స్టేటుకొన్నిలులో మోతీలాల్ గారన్నట్టు, భారతదేశ ప్రజలింకా బతికి వుండటమన్నదే ఆశ్చర్యం. ఇంత భారంవహిస్తున్నా భారతజాతికి రాజకీయంగా గాని, ఆర్థికంగా గాని, వర్తమానంలోగాని, భవిష్యత్తులోగాని ఏ విధమైన మోక్షమూ సంభవించేదారి కనపించదు. కాబట్టి, భారత శాసన సభలోనూ, స్టేటుకొన్సిలు సభలు రెంటిలోకూడా ప్రజాప్రతినిధి సభ్యులు యావన్మందీ ఏకగ్రీవంగా ఆర్థిక సభ్యుని ఆయవ్యయపట్టిక సూచనలను ఆక్షేపించటంలో అసహజమేమీ లేదు.

సభ్యుల విమర్శలకు సమాధానంగా ఆర్థికసభ్యుడు సర్ జెర్మీ రెయిమన్‌గారు కావించిన సమర్థన భారతదేశంయొక్క శ్రేయోభివృద్ధికిగాని, కనీసం తమయొక్క హేతువాద నైపుణ్యానికి గాని నిదర్శనంకాజాలదు. 1941లో కంటే దేశరక్షణ కీ యేడు ఎక్కువ వెచ్చింపబడటానికి సంగ్రామ పరిస్థితులే కారణంగాని, తాము బాధ్యులంగా మసీ, హిట్లరు, టోజోల కార్యక్రమాన్ని నిర్ణయించే అధికారం తమ చేతుల్లో లేదనీ ఆర్థిక సభ్యుడు ఎత్తి పొడుపుగా మాట్లాడాడు. హిట్లరు టోజోల కార్యక్రమానికి తాము జవాబుదారీ కాకపోవచ్చు. కాని, తమ చర్యలకు తాము భారత శాసన సభకు, తద్వారా భారత ప్రజలకూ బాధ్యులేనాకాదా? భారతదేశ రక్షణకు ఎప్పుడెంతెంత వ్యయపరుపదగునో, భారతదేశం ఎంత వ్యయాన్ని భరించగలదో నిర్ణయించవలసినవారు భారత ప్రజా ప్రతినిధులేనాకాదా? అలాంటప్పుడు, దేశరక్షణను గురించిగాని, స్వదేశీ విదేశీ సైనికుల సంఖ్యానిర్ణయంలోగాని, దేశరక్షణ వ్యయాన్ని భరించడంలో బ్రిటిషు భారతదేశాలకు గల పంపిణీ విధానంలోగాని, చివరకు భారతసైన్యాలను భారతదేశంలోనే వినియోగించుకోజాలడంలోగాని భారత ప్రజా ప్రతినిధులకు నామమాత్రపు అధికారమైనా వున్నదా? అంతదాకా పోనక్కర లేదు. భారత ప్రజాశయాలతో ఏ విధమైన సానుభూతిలేని యూరోపియన్ వర్గ నాయకుడు సర్ హెన్రీ రిచార్డ్ సన్‌గారే ప్రత్యేకం యుద్ధంకొరకు సృష్టించబడిన శాఖలలో అపరిమితమైన వృథావ్యయం జరుగుతున్నదనీ, దానిని నివారించటానికి ప్రభుత్వం పూనుకోవాలనీ హెచ్చరించారు. సైనిక వ్యయాన్ని గురించి ఈమాత్రం తెలుసుకోటానికైనా ప్రభుత్వంవారు ప్రజా ప్రతినిధులకు అవకాశం కలగజేశారా? సైనిక వ్యవహారాలనూ, రణవ్యాపారాలనూ బహిరంగంగా చర్చించటానికి వీలులేకపోతే, బ్రిటిషు పార్లమెంటులోవలె రహస్య సభద్వారా వైనా సభ్యులకు తెలియచేయవచ్చునని సభ్యులు కోరినకోరికనైనా ఆర్థిక సభ్యుడు అంగీకరించలేదు. ప్రజలపై మోపబడిన పన్నుల భారమంతటికీ హెచ్చుచలామణే కారణమని ఆర్థిక సభ్యుని జబాబు. కాని, ఈ చలామణిని అరికట్టడానికి ప్రభుత్వంవారు నాలుగేండ్లుగా చేసిన పని చిన్నమెత్తయినా లేదు. అధిక చలామణిని అరికట్టడానికి ప్రజల సహకారం అవసరమని ఆర్థిక సభ్యుడు అంగీకరించక తప్పలేదు. కాని, ప్రజా సహకారాన్ని సంపాదించేందుకై ప్రభుత్వం ప్రయత్నించిందా? ప్రస్తుత ప్రభుత్వ వర్గంతో ప్రజాసహకారం లభించదని గ్రహించినప్పుడు ప్రజా సహకారం పొందజాలిన జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పడం ప్రభుత్వంవారి కర్తవ్యం కాదా? రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధం లేని భారత వాణిజ్యమండలి కూడా భారతదేశంయొక్క ఆర్థికాభివృద్ధికి జాతీయప్రభుత్వ సంస్థాపన అవసరమని తీర్మానించి వుండలేదా? పోనీ, యుద్ధసమయంలో భారతదేశ పరిశ్రమలను ప్రోత్సహించడంలోనైనా ప్రభుత్వం ప్రజాక్షేమాన్ని పాటించిందా? యుద్ధానంతరాలకు ప్రధానమైన సమయంలోనే భారతదేశం నావలను, విమానాలను, మోటారులనూ, రైలు ఇంజనులు వగైరా భారీపరిశ్రమలను తయారుచేయలేని స్థితిలోవుండగా, యుద్ధానంతరంభారత పరిశ్రమోద్ధరణ విస్తారంగా జరుగుతుందనుకోటానికి అవకాశం ఎంతమాత్రంలేదు. ఇట్టి స్థితిలో సర్ జెర్మీరైస్‌మన్‌గారి జబాబు శాసన సభ్యుల కెవ్వరికీ నచ్చకపోవడం వింతకాదు.

75 వ జన్మదినోత్సవం నాడు
గాంధిజీకి 75 లక్షల నిధి సమర్పణ

1 వ పేజీ తరువాయి

ఆ విజ్ఞప్తి యిట్లున్నది:—

"శ్రీమతి కస్తూరిబాయి గాంధీ నిర్యాణము యావద్దేశమును దుఃఖములో ముంచివేసినది. గత 30 ఏండ్లుగా ఆమె భారతీయ జీవితములో ధరించిన పాత్రయు, చిట్టచివరకు పెరపాలలోనే ఆమె మరణించుటయు దేశమును మిక్కిలి కలత పెట్టినది. దేశములోని పెద్దపెద్ద లందరును ఆమెమరణమునకు సంతాపమును ప్రకటించి, ఆమెసేవల నుద్గడించినారు. అటు హిమాలయము మొదలుకొని ఇటు కన్యాకుమారివరకు ఇంటింటను పురుషులనక, స్త్రీలనక, పిల్లలనక అందరును కస్తూరిబాయి మరణమునకు కంట తడిపెట్టి, ఆమెపట్ల తమకుగల ప్రేమ, గౌరవములను వెల్లడించినారు. ఆమెయోగ్యతకును, తమ యోగ్యతకును తగినట్లుగా ఏదైనను ఒక శాశ్వత స్మారకచిహ్నమును నెలకొల్పువరకును భారతీయప్రజలు సంతృప్తి చెందరని మేము గట్టిగా నమ్ముచున్నాము. ఆమెపేర ఎటువంటి స్మారకచిహ్నమును నెలకొల్పినప్పటికిని అది గాంధీమహాత్ముని జీవితసరళావధులైన అనేక మానవసేవలలో ఒకదానికైనను అనుకూలించునట్లుండవలెనని కూడ దేశము కోరుచున్నది. కాబట్టి, దేశమునందన్నిప్రాంతములనుండియు ధనవంతులనుండియు, బీదలనుండియు కూడ నిరాశములు వసూలుచేసి, 'కస్తూరిబాయి గాంధీ జాతీయస్మారకనిధి' యను పేరుతో దానిని గాంధీగారికి వారి 75-వ జన్మదినోత్సవము నాడు సమర్పించి, భారతీయస్త్రీల యోగక్షేమములకును, విద్యాభివృద్ధికిని దానిని ఖర్చుపెట్టించవలెనని మేమీ ప్రయత్నమునకు పూనుకొన్నాము. గాంధీగారు పూర్తిగా విశ్వసించి ఆదరించుచున్నట్టియు, దేశములోని విద్యావేత్త లందరికిని అంగీకారమయినట్టియు బేసిక్ విద్యావిధాన సిద్ధాంతముల ప్రచారావశ్యకతను మేమీ విషయములో ముఖ్యముగా మనస్సున పెట్టుకొంటిమి. ఇదియే తగిన అదనని మాకు కోచుచున్నది. కాబట్టి, చేపు ఆర్టో బరుకు గాంధీజికి 75-వ యేడు పడుచున్నది కావున దానికి సుస్తుగా 75 లక్షల రూపాయలకు తక్కువ కాకుండ నిరాశములను పోగుచేయవలెనని మేమిందు మూలముగా దేశీయప్రజలకు విజ్ఞప్తి చేయుచున్నాము.

ఇప్పుడుగాని, ఇకమీదగాని భారతీయుడైనవాడెవడును గాఢమైన ఉద్వేగమును, గర్వమును వెల్లడించకుండ గాంధీగారి పేరు ఉచ్చరింపలేడు. కాని, ఆ ఉద్వేగముగాని, గర్వముగాని గాంధీగారి జీవిత లక్ష్యములను మనస్ఫూర్తిగా అభినందింప గలిగినప్పుడే చరితార్థములు కాగలవు.

మానవజాతి సేవకుడుగానే (ఆ మానవజాతిలో ఒక భాగమే భారతదేశము. అది ఆయనపాల బడినది) గాంధీజీ అపారమైన పేరు గడించినాడు. గౌరవము సంపాదించినాడు. మహాత్ముడైనాడు. పరిపాలనా దక్షుడుగాను, రాజకీయ ధురంధరుడుగాను పేరు సంపాదించుకోవలెనని ఆయన యెన్నడును అనుకోలేదు. కాని, ఆయన పలుకుబడి రాజకీయములలోను, ఆర్థిక విషయములందును, సాంఘిక వ్యవహారములలోను అమోఘముగా వ్యాపించి యున్నదన్నదో అదికూడ మానవజాతిబాధలను తొలగించి, వారి యోగక్షేమాభివృద్ధికి అత్యవసరమైన అన్ని రంగములలోను ఆయన ఎంతతంగా పాటుపడినాడో దానికనిదర్శనముగా నున్నది.

అటువంటి మానవశ్రేయోభిలాషికి, జీవిత చరమ భాగమునిని పోగొట్టుకొన్న యీ దుఃఖసమయములో, ఆయనపవిత్రస్మృతికి చిహ్నముగా ఈ నిధిని సమర్పించి, ఆయన పట్ల కృతజ్ఞత వెల్లడించుట ముఖ్యకర్తవ్యమయి యున్నది."

ఈ నిధి ప్రధాన కార్యస్థానము బొంబాయిలో ఉండును. రాష్ట్రములలోను, సంస్థానములందును ఈ నిధికి విరాళములను వసూలుచేయుటకై రాష్ట్రీయ సంఘములను ఏర్పాటుచేయుటకు పైవేర్కొన్న కార్యకర్తల కమిటీ వెంటనే పూనుకొనును. వసూలుచేయవలసిన పద్ధతులను గురించి సదరు కమిటీ ఒక నియమావళిని తయారుచేయును. దాని ప్రకారమే వసూళ్లు జరుగవలెను. ఈ కార్యక్రమమునుగురించిన వివరములన్నిటిని కమిటీకార్యదర్శి యెప్పటికప్పుడు ప్రజలకును, ప్రచారకులకును ప్రకటన రూపముగా తెలియజేయుచుండును.

"ఈ మహాకార్యమునకు అన్ని వర్గములవారును సంపూర్ణసహకారము నిస్తురని మేము నిస్సంశయముగా నమ్ముచున్నాము. దేశములో అక్కడక్కడ చిన్న చిన్న స్మారకచిహ్నములకై చిల్లర నిధులను ప్రోగుచేయుచున్న చిన్న చిన్న సంఘములన్నియు ఈ మహాసంస్థలోనే చేరిపోయి ఈ అఖిలభారత ప్రయత్నమును విజయవంతము చేయవలెనని కోరుచున్నాము." అనికూడ విజ్ఞప్తిలో కలదు.

ఈవిజ్ఞప్తి పత్రములో ఈ క్రింది వారు సంతకములు పెట్టినారు:—పండిత మదన మోహన మాలవ్యా, పై కమిటీలోని తొలి 9 మంది పెద్దలు, కార్యదర్శి, సర్ శ్రీరామ్, జి. యల్. మెహతా, సర్ యస్. గోపాల స్వామి అయ్యంగారు, పండిట్ హృదయనాథ్ కుంజ్రూ, యస్. యమ్. జోషి, జుగల్ కిషోర్ బిర్లా, యస్. ఎ. బ్రెల్వీ, పి. యస్. శివస్వామి, యస్. ఆర్. సర్కార్, సర్ ఏ. ఆర్. దళాల్, సుబ్బరాయన్ సతి, కామేశ్వరీ నెహ్రూ, కమలనయన్ బజాజ్, ఎ. సి. దత్తా, సేఠ్ యల్. యస్. గడోడియా, లాలా నారాయణ దత్తు, బి. దాస్, ప్రాణలాల్ దివోకరన్ నంజీ, సర్ బద్రీదాస్ గోయెంకా.

బర్లిన్‌పై ప్రచండ విమానదాడి

లండను, మార్చి 8:

బలీయమగు అమెరికను ఆకాశదుర్గవిమానదళములును, లిబరేటర్ విమానదళములును నేడు బర్లిన్‌నందలి పారిశ్రామిక లక్ష్యములపై దాడులు గావించెను. 350 వేల రంబె హెచ్చు చిచ్చుబాంబులును, 10 వేల కంటె హెచ్చు ప్రేలుడుబాంబులు వేయబడెను.

83 శత్రువిమానములు కూల్చబడెను

నేడు పట్టపగలు జరిగిన ఈ దాడిలో అమెరికావారికి 38 బాంబరు విమానములు నష్టమయ్యెను. బాంబర్ల రక్షణార్థము జల్లిన అత్యంత బలీయమగు ఫైటరీదళములు 83 జర్మను విమానములను కూల్చెను. అమెరికను ఫైటర్లు 16 మాత్రము నష్టమయ్యెను.

గొప్పవిమాన యుద్ధములు

నేటి మధ్యాహ్నము జర్మన్ న్యూస్ ఏజన్సీ ఈ క్రిందివార్తను ప్రకటించెను:- నేడు మధ్యాహ్నము యుద్ధమునకు కొంచెము పూర్వము బలీయమగు అమెరికను బాంబరు దళమొకటి ఫైటర్ల సహాయముతో సరిహద్దు దాటి పశ్చిమజర్మనీలో ప్రవేశించి, తూర్పుగా ఎగిరివచ్చెను. ఒంటిగంటనుండి బలీయమగు జర్మను ఫైటరుదళములకును అమెరికను బాంబర్లకును హోరోహోరి ఉత్తరమునను, పశ్చిమమును అతిఘోరవిమానయుద్ధములు జరిగెను.

వేయి అమెరికను బాంబర్లు దాడిలో పాల్గొనెను

నేడు బర్లిన్‌పై జరపబడిన బాంబుల సంఖ్యను బట్టి మాచినయెడల దాదాపు ఒక వేయి అమెరికను బాంబర్లు నగరముమీదికి వచ్చెనని తలపవచ్చును. ఈ యుద్ధములో పట్టపగలు జరిగిన దాడులన్నిటికంటె గొప్పదగు ఈ దాడిలో బాంబర్లను నడుపువారు, ఫైటర్లను నడుపువారు కలిసి దాదాపు 12 వేలమంది అమెరికను వైమానికులు పాల్గొనిరి. ఈ బాంబర్లును, ఫైటర్లును దాడి కాయత్తమగుటకు గాను విమానాశ్రయములలో భూమిమీద దాదాపు 50 వేల మంది పనిచేసిరి. జర్మకులు వెయ్యి ఫైటర్లను, భూమిమీద పనిచేయువారిని 5 లక్షల మందిని ఉపయోగించిన యెడల నేటి విమాన సంగ్రామమునందు దాదాపు 6 లక్షల మంది పాల్గొనియుందురు. జర్మను ఫైటర్ల ప్రతిఘటన విస్తారముగా నుండెను. ఐనను, యిదివరకు జరిగిన దాడులకంటె ఈ దాడిలో అమెరికావారి నష్టములు చాల తక్కువని ప్రథమ నివేదికలవలన తెలియుచున్నది. ఇక్కడ పోర్టీ జర్మనీకి కావలసిన తుపాకిగుండ్లలో సగభాగము ఉత్పత్తిచేయునని అంచనా వేయబడుచున్నది. షీన్ పోర్టు, స్టట్ గార్టుల తరువాత తుపాకి గుండ్లను ఉత్పత్తిచేయు ముఖ్యఫాక్టరీ యిదియే.

సోమవారం దాడిలో అమెరికావారి నష్టములు

బర్లిన్‌మీద గత సోమవారము జరిగిన పగటిదాడిలో అమెరికనులవి 68 బాంబర్లు 11 ఫైటర్లు నష్టమయ్యెను. రాయిటర్.

రోజుకు 40 వేల తులముల బంగారం

పాట్నా, మార్చి 8:—

'విదేశవస్తువు లమ్మినందువల్ల వచ్చిన లాభాలను ఇండియాకు జమకట్టవలెనని ప్రజలు కోరేది చాలా న్యాయమైనదీ, సహేతుకమూనూ. ఇందుకు భారత ప్రభుత్వంవారెందుకు సందేహించాలో తెలియడంలేదు' అని రాయ్ బహదూర్ శ్యామనందన సాహేగారు (బీహార్ వాణిజ్య సంఘాధ్యక్షులు) ఒక ప్రకటనలో తెలుపుచున్నారు. "1943 ఆగస్టునుంచీ ఇండియా రిజర్వుబ్యాంకు రూ 85 లక్షల విలువగల బంగారాన్ని అమ్మినట్లు ప్రయివేటు అంచనాలవల్ల తెలుస్తోంది. అందు చాలాభాగం శ్రీ॥ ఆఫ్రికాలో చాకాగాకొని ఇక్కడ ప్రియంగా అమ్మినారు.

ఇండియను మార్కెటులో జనవరి ఆఖరు వారందాకా రోజుకు 40 వేల తులాల బంగారం అమ్మడైందని తెలుస్తోంది. క్రయ విక్రయ ధరలకు వ్యత్యాసం రూ 10 చొప్పున వ్యత్యాసం వున్నదనుకుంటే 1943 ఆగస్టు నుంచి నూటా రోజుకు నాలుగు లక్షల చొప్పున తెప్పించి వుండాలి. మనదేశంవంటి దరిద్రదేశాన్ని కేవలం నిర్లక్ష్యం చెయ్యదగిన మొత్తంకాదు. దీనిని భారత బ్రిటిషుకి గాక ఇతర కోశాగారాలకు సంపటం బ్రిటను చెప్పకునే ధర్మకర్తృత్వ నిర్వహణానికి భంగమే అవుతుంది.

కెన్యాలో అనావృష్టి

భారతీయులకు నేతిచుక్క లేదు

కెన్యా, మార్చి 9:

అనావృష్టి మూలాన ప్రజలకు వెన్న రేషన్ 8 ఔన్సుల నుండి 6 ఔన్సుకు తగ్గింది.

భారతీయులకు నేతిచుక్క తాత్కాలికంగా సప్లయి పూర్తిగా ఆగిపోయింది;

అమెరికా అరేబియా పెట్రోలు లైను

హెరాల్డు ఇక్స్ సమర్థన

వాషింగటను, మార్చి 7:—

"అరేబియాలో లభించిన పెట్రోలు అమెరికాకు ఒక మనము ఉపయోగించుకొనక పోయినట్లయితే మన దేశభద్రతకు హాని కలిగించినవారవుదుము" అని అమెరికా స్టేటు కార్యదర్శి హెరాల్డు ఇక్స్ గారు రేడియో ఉపన్యాసములో తెలిపిరి.

"ఇప్పుడు మనకున్న సరకు యుద్ధ వినియోగానికి, ప్రజా వినియోగానికి సరిపోయి వంతగా లేదు" అనిరి. రాయిటర్.

క్రొత్త అర్జంటైను ప్రభుత్వం

పెట్టమినిస్టరు, మార్చి 8:

కొత్త అర్జంటైనా ప్రభుత్వంపట్ల బ్రిటిషుజైఖరిని విదేశాంగమంత్రి ఈడెన్‌గారి వాళ్ళ కామన్సుసభలో వివరిస్తూ, బోన్ అయార్సునందలి బ్రిటిషురాయబారి ఇప్పటి అర్జంటైనా ప్రభుత్వంతో మామూలు నిత్యవ్యవహారాలు తప్ప మరేవ్యవహారాలు జరుపుటలేదనియు యీ విషయమున అమెరికా ఎట్టివైఖరి అవలంబిస్తున్నదో బ్రిటను కూడా అదేజైఖరి అవలంబిస్తున్నదనియు నుడివిరి. (రాయిటర్)

నిస్పృహ ఏర్పడింది

భారత అవష్టంభనపై జైనా ప్రముఖుని అభిప్రాయం

బొంబాయి, మార్చి 8:—

"ఏకీభావంవల్లనే జైనా జపానును తీవ్రముగా నిరోధించ గలుగుచున్నది." అని లుయాంగ్ తెలిపిరి. బందుబారిపోయిన రాజకీయపరిస్థితి భారతవిద్యార్థులలో నిస్పృహా భావమును కలిగించినదనియు, భారతీయుల ఓర్పు జైనాప్రజల ఓర్పుకన్న ఎక్కువదనియు చెప్పిరి. అ. ప్రె.

సురేశ వైద్యగారి విచారణ

కౌంటరుబరీ, మార్చి 8:—

అమెరికాలోని టైము అను పత్రికకును లైఫ్ అను పత్రికకును లండను సంపాదకీయ వర్గమునకు చెందిన భారతీయుడగు సురేశ వైద్యగారు నిర్బంధ విధిగ సైన్యములో చేరుటకు సన్నాహకరుస్తులను ధరించి కవాతు పద్ధతులను నిరాకరించినందున సైనిక న్యాయ విచారణసభలో ఆయనకేసు విచారణ నడిచుట ప్రారంభమయినది. వైద్యగారి తరపున స్టీఫెను ముర్రేగారు వాదించుచున్నారు.

తాను భారతీయుడ నగుటచేత బ్రిటిషువారి పటాలంలో నిర్బంధ విధిగ చేరవలెనని కోరుటకు వీలు లేదని యిదివరలో ప్రధానమంత్రికి వీరు విన్నవించుకొని యుండిరి. దీనిని గూర్చి పార్లమెంటులో ప్రశ్నలు వచ్చెను. ప్రొసిక్యూషను తరపున జె. సి. మరాకుగారు వాదించుచున్నారు. హెచ్. ఆర్. లెంట్జ్‌గారు విచారణ చేయుచున్నారు.

సురేశవైద్యగారు యీ విషయములో ఒక ధర్మసిద్ధాంతమును సాధించుటకై పట్టుదలతో నున్నారనియు, కాని తమ భాగ్యరేఖ అవసరమయినపుడు వహించుచుపు మిమీ దీక్షితవారు కారనియు ముర్రేగారు వాదించిరి. వైద్యగారి నిష్కపట ప్రవర్తనమును గూర్చి పార్లమెంటుసభ్యులైన సోరెన్సెను గారును, బ్రిటిషు కార్మికపక్ష కార్యదర్శియైన ఫెన్నరు బ్రాక్వేగారును వెలుబుచ్చిన సదభిప్రాయములను ముర్రేగారు కోర్టులో చదివిరి.

వాయిదాలం

కోర్టులో వైద్యగారు యిట్లు తెలిపిరి:—"నేను ఇంగ్లాండుకు వచ్చినతరువాత ఇదివరకెప్పుడూ కోర్టు కెక్కలేదు. ఇదే మొదటిసారిగా కోర్టు కెక్కవలసి వచ్చింది. బ్రిటిషు సైనికులతో నాకుచాల పరిచయం గలదు. వారు మంచి గౌరవమర్యాదలతో వ్యవహరిస్తారు. అందువల్ల ఇండియాకు ఇంగ్లాండునకు పరస్పర బాంధవ్యం ఎక్కువ వృద్ధిపొందగలదు. నేను యీ విషయంలో కొన్ని ఆత్మనియమములను బట్టి సైన్యంలో చేరుటకు నిరాకరిస్తున్నాను. ఈ విషయమును కోర్టువారు గమనించాలని కోరుకున్నాను." కోర్టువారు శిక్షవిధించే యడల అపీలుకి 'బేలయిన శిక్షగ విధించాలని' కోరుచున్నాను.

వైద్యగారు కేవలం రాజకీయ కారణముల చేత సైన్యంలో చేరుటను నిరాకరిస్తున్నట్లు కోర్టువారెందుకు భావిస్తున్నారో తెలియబలేదని ముర్రేగారనిరి.

1941 లో వైద్యగారు ఇండియాకు పోవుట కనుమతికోరగ నిరాకరింపబడెను. యుద్ధం మూలంగా స్వదేశానికి పోవీలులేక యిక్కడనున్నారు. వారిక్కడ స్థిరనివాసులు కారు. వారు వివాహ విచ్ఛేదమునకు దరఖాస్తుపెట్టినచో, అతడు విదేశీయుడు గనుక విడాకుల కేసు విచారణ చేయుటకు యీ దేశపు కోర్టునకు అధికారం లేదని నిర్ణయిస్తారు, అని ముర్రేగారు వాదించిరి.

సిగరెట్ల గరిష్ఠధరలు

న్యూఢిల్లీ, మార్చి 8:

ఈ క్రిందికాల సిగరెట్లకు మార్చి 1 వ తేదీనుండి ఇండియాప్రభుత్వం యీ క్రింది గరిష్ఠధరలను నిర్ణయించియున్నది. ప్లేయర్స్ బాదిలర్ 50 సిగరెట్లు డబ్బా 1 కి రు. 1-6-0 నేవికట్ మీడియం, ప్లేయర్స్ వర్జీనియా, ఎల్సా నేవికట్, 50 సిగరెట్లడబ్బా రు 1-4-0 ప్లేయర్స్ బాదిలర్, ప్లేయర్స్ కాప్స్టన్ (పెద్దపైపు) 10 సిగరెట్లు 0-4-6 ప్లేయర్స్ వర్జీనియా పెట్టె 0-4-0 సిజర్స్ పెట్టె 0-3-6 ఎలిఫంటు 0-2-6 బాటిల్ ఆక్స్, దశరా, పెడ్రో, రెడ్‌బర్డు, రెడ్ లాంపు, లెబిగ్రాపు, టైగర్‌వాచ్, టైగర్, వాచ్ గోల్డన్‌ట్రీ, రకాలు 10 సిగరెట్ల పెట్టె 0-1-0.

శ్రీ॥ శే॥ పెనుమత్స సూర్యనారాయణగారు

రాజమహేంద్రవరము, మార్చి 7:—

కాంగ్రెసు హోమరిల్సు పక్షమునకు జెందినట్టియు, తూర్పుగోదావరి జిల్లా కిసాను నాయకుడునగు శ్రీ పెనుమత్స సూర్యనారాయణగారు, 29 వ ఏట క్షయవ్యాధివలన నిన్న రాజమహేంద్రవరములో చనిపోయిరి. వీరు గత 7-8 మాసములనుండి క్షయవల్ల బాధపడుచున్నారు. రాజకీయములలో పాల్గొనని సందులకు శ్రీ సూర్యనారాయణగారు రెండు పర్యాయములు శిక్షింపబడిరి.

గుడివాడ తాలూకా రైతుల సభ

గుడివాడ, మార్చి 9:

గుడివాడ తాలూకా రైతుల సభ ప్రస్తుతం ఆగిపోయింది. అని శ్రీ సుబ్బారావు పెద్దిగారు తెలుపుచున్నారు.

గుంటూరు జిల్లా కియ్యూమరల యజమానుల సభ

గుంటూరు, మార్చి 8:—

గుంటూరు జిల్లా కియ్యూం మిరల యజమానుల సభవారు శ్రీమతి కస్తూరిబాయి గాంధీగారి మరణమునకు విచారము సానుభూతి వెలుపుగా తీర్మానం గావించెను.

వాకంగి రామబ్రహ్మయ్య

మోసము

26 2 44 తేదిన మాగుబాష్టా మధ్యగారి కావలిస్తారు వాకంగి నాగ లక్ష్మి బిడ్డ రామబ్రహ్మయ్య డి.1493/-లు దొంగిలించి పరారి అయినాడు. ప్రబుం నెం 69/44 సన 408 శా. పోలీసుకేసు అయినది. రామబ్రహ్మయ, బొట్టుమీగిన, సన్నగా 5½ అడుగులు దుత్తు పుంటాడు. గుర్తుధారుడు ఫోటో క్రింద చూపించబడియున్నది. దిగువ అడ్రసుకైన దగ్గరి పోలీసుస్టేషనుకైన అతనిజాడ తెలుప వలెను. తగుబహుమతి ఇవ్వబడును యెడల సంతోషపడగలము.

చుండూరు వెంకటేశ్వర్లు అండ్ కంపెనీ,
బట్టల షాపు, గుంటూరు.



ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు — రిజిస్టరు

నెం. 61228 రు — నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 జేసరిసైజు కమలం 1-కి రు. 1-4-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు జేసరిసైజు

కమలం1-కిరు. 1-4 కమలం 1-కి రు. 1

రాళ్లుపెట్టిన నగలు అర్డర్లుబట్టి చేసి ఇవ్వబడును. బయటూరు అర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

నూనె పిల్లరు! నూనె పిల్లరు!! నూనె పిల్లరు!!!



ఏనూనె అయినా 12 గంటలలో 250 నత్తబ్బాలు శుభ్రంచేయవచ్చును. బంగారికి కావలసిన పంపు, కొలిమి, ఫిల్టరుగుడ్డ మొదలైన సామానులన్నీ సప్లయిచేయబడును. పనిచేయుచు న్నవారికి 2 హెచ్. పి. కాలును. వివరాలకు వ్రాసి తెలిసికొనుడు.

GURU NANAK KOHLU FACTORY,
QUEENS ROAD, AMRITSAR. 1 a (2-91)

గుంటూరు మండల బియ్యపు యంత్రాలయ వర్తక మహాసభ

యలవర్తి శ్రీరాములుచౌదరిగారి అధ్యక్షతను సమావేశం

18/2

గుంటూరు, మార్చి 7:—

గుంటూరుమండలబియ్యపు యంత్రాలయ వర్తకమహాసభ ఈ దినము 10-30 గంటలకు శ్రీ కన్యకా పరమేశ్వరి సత్రములో శ్రీయుత ఎలవర్తి శ్రీరాములుచౌదరి (తెనాలి)గారి అధ్యక్షతక్రింద జరుపబడెను. శ్రీ టి. భాస్కరరావు ఐ. సి. యస్. జిల్లా కలెక్టరుగారు ప్రారంభోత్సవము జరిపారు. సభకు మిల్లు యజమానులు చాలమంది విచ్చేశారు.

మొదట రావు బహదూరు ఆలపాటి కుటుంబరావు (బెజవాడ) వర్తక పతాకారోహణము జరిపారు. సంఘము చిరస్థాయిగా నుండి, అన్నికాల వ్యాపారస్థులకు సహాయము చేయవలెనని కోరారు.

ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ రా॥ బి॥ తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగారు, శ్రీయుతులు రా॥ బి॥ ఆలపాటి కుటుంబరావుగారికి, సభాధ్యక్షులైన ఎలవర్తి శ్రీ రాములుచౌదరి గారికి, ప్రారంభకులైన శ్రీ టి. భాస్కరరావుగారికి సన్మానపత్రములు సమర్పించారు.

శ్రీయుత అరవపల్లి వెంకటరావు,(కార్యదర్శి) పైవారిని పుష్పమాలాలంకృతులుగా జేశారు.

శ్రీ రావుబహదూర్ తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠి స్వాగతోపన్యాసం

గుంటూరు జిల్లాలో 99 బియ్యపు యంత్రాలయములు చిన్నవి పెద్దవి కలవు యిట్టి యంత్రాలయములు నడపుటకు వలయు సామానులు అవసరమైనవి దొరకకనున్నూ, సామానులు ధర 20 రెట్లు పెరిగి దొరకకకున్న యిబ్బందిపడుచూ మిల్లులు నడుపుచూ వచ్చుచుంటిమి. 99 మిల్లులలో 10 మిల్లులు మాత్రమే స్వంతదారులచే వర్తకము చేయబడుచున్నవి. 20 మిల్లులు దండుపు వగయిరా పద్ధతులతో ఉండియున్నవి పోగా నికరం 70 మిల్లులకు యజమానులొకరు, వర్తకము చేయువారింకొకరు నైనుండిరి. యీ పరిస్థితులలో యీ సంవత్సరము యుద్ధతీవ్రతకు దోడు మిల్లుల యజమానులు అడ్డులుకూడా కనీసము 5 రెట్లుకక్కువలేకుండా 10 రెట్లవరకు పెంచియున్నారు. అట్టి పరిస్థితులలోకూడా వర్తకము చేయువారము వదలిపెట్టలేక అడ్డులకు తీసుకొని నడుపుచుంటిమి. యీ లాభములేని వర్తకములో జి. పి. ఒగారు రిక్విజిషన్ చేసి గవర్నమెంటు స్టాండర్డు రేటని మ 1 కి రు 8-3-0 చొ॥ బియ్యము తీసుకొని వెళ్లుచున్నారు. అలేటుపు గిట్టింపుగా ధాన్యము ఇచ్చు వ్యక్తిగాని యిప్పించు దాతగాని కనుపించలేదు ధాన్యముకర త్గ్గినందున కోరుచున్నాము పంచు రైతుకు సడిన పంటమీద వచ్చు పరుమానము ఖర్చులకు చాలకనున్నది నర పెంచినయెడల ప్రజలు ధరలుపెట్టి కొనలేక తహతహ పడుచున్నారు. అటు రైతులను, యిటు కొను ప్రజలవలనను అవస్థపడు మార్గము యేర్పడినది. మన జిల్లాలో 4,60,000 యకరములు పరిపంట కి,84,000 యా॥లు జొన్నపంట, 1,85,000 యా॥ల సజ్జపంట, 1,85,000 యా॥లు రాగిపంట. 2E5,00 యా॥లు మొక్కజొన్న, 48,E00 యా॥లు వరిపంట, 98,000 యా॥ల కొర్రపంట వేయబడుచుండెను. మొత్తం 12,19,E00 యకరములలో సుమారు 3/8 వంతు వరిధాన్యము పండుచున్నదిమిన్న 5/8 వంతు మెట్టపంటలు పండు విస్తీర్ణమైయున్నది. పెట్టపంట విస్తీర్ణ మెక్కువ కాని పలసాయమునకు వచ్చువరకు అందనా ప్రకారము అందుబాటులేక యుంటున్నది జిల్లా జనసంఖ్య మొత్తం 22,77,000 అయియుండెను. జిల్లా జనసంఖ్యకు ప్రతినిత్యం కావలసిన ఆహార పదార్థములు రెండు భాగములుగా విభజింపవలసియున్నది. బస్తీలలో ఉండు జనసంఖ్య షుమారు 5,00,000 మంది ఉండవచ్చును. అట్టివారికి ప్రతినిత్యం ఒక మనుషుకు తక్కువలేకుండా కావలయును. మిగతా 15,77,000 మందికి మనిషి 1 కి 1½ మానుకు తక్కువలేని ధాన్యము కావలసియున్నది. అనగా ప్రతినిత్యం గుంటూరు జిల్లా ప్రజలకు 1429 టన్నులు బియ్యం జొన్నలు వగయిరాలు కావలసియున్నది. పంట నిమిత్తమై విత్తనము పెట్టిన యేరి తూను బట్టి 12,19,500 యకరములు మాత్రం అయిన, పండు పంట వరిధాన్యము 2,40,000 టన్నులు, పెట్టపంటలు 2,10,000 టన్నులు అయి యుండవచ్చును. పంట మొత్తం 4,50,000 టన్నులు మాత్రమే సరిగా పండినయెడల ప్రజలు యింటికి చేరవలగు. జనాభాకు తండికి గాను 5,16,000 టన్నులు కావలసి యుండెను. జిల్లా మొత్తంమీద పంటపండనని చేసికున్న అంచనా ప్రకారము పండినను, పండకపోయినను తినుటకు కావలసిన అంచనా తప్పదని నా యూహ. అందుచలన లోటు 65,000 టన్నులు సంవత్సరమునకు మన మండల ప్రజలకు కావలసినది తినుటకు తప్పదని నేను పక్కాలు వేసుకొన్నాను. సహజముగ గుంటూరు జిల్లా నుంచి ఎగుమతిచేయు ఏ ధాన్యమున ఏ పరిస్థితులలోకూడా లేదనిన్ని, అన్ని పరిస్థితులలో కూడా గుంటూరుజిల్లాకు బయట జిల్లాలనుంచి బియ్యం, జొన్నలు, సజ్జలు, వగయిరాలు తెప్పించుకొని పై చూపిన 36,000 టన్నుల భర్తీపర్చుకొను చున్నదని మనవి చేయుచున్నాడను.

సరుకు లేక యంత్రాలయములవారు బియ్యం అమ్మనియెడల తిరుబండారము కాచిపెట్టుకొని ఎక్కువధరలకు అమ్ముచున్నారను అపనిందకు మనము పాల్పడకూడదు. గుంటూరు మండలమునకు 9తాలూకాలు ఉండియున్నవి.

ఇక ముందు మనము చేయు వర్తకము బాగుగా ఖర్చులుగాక రు 100-0-0 కు రు 1-0-0 మార్జను యిచ్చిన వ్యాపార మంతయు గవర్నమెంటువారి వుత్తరువులప్రకారం నడిపి వర్తకులు నెయ్యుకున్న ఆదాయమునకు ఆశపడలేదని కీర్తి తెచ్చుకొనవలయును. అట్లు చేయుటకు మనము సిద్ధముగా నున్నామని గవర్నమెంటుకు తీర్మానరూపముగా తెలుప కోరెదను.

ప్రారంభోపన్యాసం

టి. భాస్కరరావుగారు (కలెక్టరు) సభను ప్రారంభించుచు, ఈ కార్యమును మనము నిర్వహింపమని కోరినందుకు తమ హృదయపూర్వక వందనము లర్పించుచు ఈతెరుణమున వర్తకులు ప్రభుత్వమున కెన్ని విధములో సహాయము చేయవలెననియు, ముఖ్యముగా "నల్లమార్కెటు" రూపు మాపవలెననియు, కంట్రోలు ధరలు నిర్ణయించిన ప్రకారము వస్తువులు అమ్మవలెనని కోరారు. తమకు ధాన్యము తెప్పించి తిరువాత, తాము కోరిన ప్రకారము 100 కి 1 రూపాయ మాత్రము లాభము తీసుకొని అమ్మవచ్చుననియు, యేవిధముగా నైనను పేదలకు ఒక బస్తాబియ్యము రూ 24 లేక రూ 25/- కో అమ్మునట్లు తప్పక చూడవలెననని కోరారు. మరియు గుంటూరుజిల్లానుండి యెగుమతి చేయు ధాన్యము యున్నదా లేదా అనవిషయమును గూర్చి జిల్లా మేజస్ట్రేటుగారి ద్వారా ఒక వారములో తెప్పిదమన్నారు. ఇతర విషయములనుగూర్చి ఆలోచించి చెప్పెద మని సెలవిచ్చారు.

అధ్యక్షుల ప్రసంగం

అధ్యక్షులు: శ్రీ ఎలవర్తి శ్రీరాములుచౌదరిగారు, తాము పెద్దన్నకానని, పెద్దతనమని గాకపోయినప్పటికిని, ఈ అఖండ సన్మానమునకు తమ హృదయపూర్వక వందనము లర్పించుచు, యీ సంఘము చిరస్థాయిగా నిలబడి యుండవలెననియు, ఈ సంఘములో చేరనివారు తప్పక చేరి తమ కోరికలు నెరవేర్చుకోవచ్చు ననియు సంఘమె బలమని పక్కాగా నుంచారు. ప్రభుత్వము కూడా వ్యక్తులకు బదులు సంఘములను గౌరవించునియు, ఆ పనిచేయు సమయములో వర్తకులందరు చేరి తమ పని ప్రభుత్వమువారిచే సాగించు వచ్చునని తెప్పారు.

గుంటూరులో దక్కెర యిబ్బంది

ఒకవారముగా లోపలనుండి జరుగు పంచదార లేక గాలి యిబ్బంది పడుచున్నారు. "కో-ఆపరేటివు" స్టోర్సులలో ప్రతిదినము వెళ్లినను "రేపు, రేపు"అని చెప్పెదరు. కాఫీలో బెల్లము వేసుకొని త్రాగుచున్నారు.

శ్రీ కోటంరాజు రామారావుగారు

అలహాబాదు, మార్చి 8:—

పత్రికారచయిత వృత్తిలో 1944 సం॥ మార్చి 14 వ తేదీ నాటికి 25 యేండ్లకాలం పూర్తిచేసే "నేషనలు హెరాల్డు" సంపాదకుడు శ్రీ కోటంరాజు రామారావుగారికి కానుకయును సన్మానపత్రమును సమర్పించుటకు కొందరు తలపెట్టియున్నారు. అందుకుగాను శ్రీయుతులు గోపాల్జి మెహరోత్రా, యస్. కే. ముకర్జి బి. యస్ రావు, యస్ యస్ సన్యాల్, యస్. జి. కోకావే, పి. టి. టాండన్, నిర్మల్జిగార్లు ఒకకమిటీగా ఏర్పడియున్నారు. అలహాబాదు విద్యార్థుల సంఘము శ్రీ రామారావుగారికి సన్మానపత్రము సమర్పించుటకు నిశ్చయించెను.

(అ. ప్రె.)

ఉత్కళ విశ్వవిద్యాలయం

3.

బరంపురం, మార్చి 6:—

మొదటి ఉత్కళ విశ్వవిద్యాలయపు సెనేటుకు ఛాన్సెలరు అయిన గవర్నరుగారు 50 మందిని నామినేటుచేశారు. వారిలో 15 మంది స్వతంత్ర సంస్థానాలవారు, తక్కిన 35 గురు బిస్సాయివారిలోను 8 మంది బిస్సా శాసనసభ్యులు, 2 బిస్సానుండి ఎన్నుకోబడి కేంద్రశాసనసభ్యులుగా ఉన్నవారు. 3 గురు మిషనరీలు; 4 గురు ఆంగ్లులు; ఈ 4 గురులో మన్గురు ఉపాధ్యాయవృత్తిలోనివారు; ఒక్కరుమాత్రమే ప్రజాహిత జీవనంలోనుండి వచ్చినవారు. వీరు పండిత ఉన్నవ రామలింగంగారు. తక్కిన వెలునువారు (1) గోడా జగన్నాథం (ఖల్లికోట కాలేజీ) (2) సి. వి. ఎల్. నరసింగరావు (పర్లాకిమిడి కాలేజీ) (3) నీరుగంటి హనుమంతరావు(జయపురం హైస్కూలు.)

3.

అమ్మకం

విశాఖపట్టణం టౌన్, గోదావరి స్ట్రీట్‌లో గుడ్సుపెడ్డకు జేరుకభాగములో మధ్యగా నున్న "వాట్సన్ లాడ్జి" బంగళాయున్ను, నెం. 16/88 రుగల దానితాలూకు స్థలమున్ను ది 11-3-44 శనివారం సా॥ 4 గం॥లకు మద్రాసు, అడ్మినిస్ట్రేటర్ జనరల్‌గారి యిన్‌స్ట్రక్షన్సు ప్రకారము, గవర్నమెంటు పేలుడుదారులైన గ్యాబీ & కంపెనీవారిచే వేలమున అమ్మబడును.

టెండరులు

మద్రాసు కార్పొరేషన్, మద్రాసు సిటీలో, కార్పొరేషన్ జంత

శాలలలోని యెద్దులను మేపుటకు 1944-45 సం॥నకు (1) శుద్ధమైన యెండ వరిగడ్డి, (2) పచ్చిగడ్డి సప్లయిచేయుటకు కమీషనరుగారిచే రిప్పన్ బిల్డింగ్సులో వారి ఆఫీసునందు 17-3-1944 తేదీ శుక్రవారము సా॥ 3 గం॥ల వరకు సీలుచేసిన కవర్లలో టెండర్లు తీసికొనబడును. టెండరుదారులు 1-4-1944 తేదీనుండి (1) ఒక సంవత్సరానికి (2) ఆరునెలలకు సప్లయిచేయుటకు రెండువిధాలుగా టెండర్లు పంపుకోవలెను నెలకు సుమారు 5,00,000 పౌనుల దాకుడు వరి చెత్తయున్నూ, 1,50,000 పౌనులపచ్చిగడ్డియున్నూ కావలసియుండును.

టెండరుఫారములు ఒక్కొక్కదానికి రు 1/ చొప్పున చెల్లించి మద్రాసు కార్పొరేషన్ హెల్తు ఆఫీసరుగారివద్ద నుండి తీసుకోవచ్చును. టెండరుఫారములో తెలిపిన మొత్తమును కార్పొరేషను భజానాలో చెల్లించి సదరు రశీదును టెండరుతో పంపవలెను. అంగీకరింపబడిన టెండరుగారు కంట్రాక్టు విలువ మొత్తములో 5% నగదు హామీగా డిపాజిటుచేయవలెను.

రిప్పన్‌బిల్డింగ్సు 7-3-1944 } వీ. పుల్లారెడ్డి, కమీషనరు.

మద్రాసు కార్పొరేషన్, మద్రాసు సిటీలో, కార్పొరేషన్ జంత

శాలలలోని ఎద్దులకు మేపుటకు 1944-45 సం॥నకు సుభ్రమైన ఉలవలు సప్లయిచేయుటకు కమీషనరుగారిచే రిప్పన్‌బిల్డింగ్సులో వారి ఆఫీసునందు 17-3-1944 తేదీ శుక్రవారము సా॥ 3 గం॥ల వరకు సీలుచేసిన కవర్లలో టెండర్లు తీసికొనబడును. టెండరుదారులు 1-4-1944 తేదీనుండి (1) ఒక సంవత్సరానికి (2) ఆరునెలలకు సప్లయిచేయుటకు రెండువిధాలుగా టెండర్లు పంపుకోవలెను. నెలకు సుమారు 27,000 పౌనుల ఉలవలు కావలసియుండును.

టెండరు ఫారములు ఒక్కొక్కదానికి రు 1/ చొప్పున చెల్లించి మద్రాసు కార్పొరేషన్ హెల్తు ఆఫీసరుగారివద్ద నుండి తీసుకోవచ్చును. టెండరుఫారములో తెలిపిన మొత్తమును కార్పొరేషను భజానాలో చెల్లించి సదరు రశీదును టెండరుతో పంపవలెను. మరియు మచ్చుఉలవలు సీలుచేసిన తెల్లని సీసాలో పంపవలెను. అంగీకరింపబడిన టెండరుదారు కంట్రాక్టు విలువ మొత్తములో 5% నగదు హామీగా డిపాజిటుచేయవలెను.

రిప్పన్‌బిల్డింగ్సు 7-3-1944 } వీ. పుల్లారెడ్డి, కమీషనరు.

రు 50 ల బహుమతి

సిద్ధ యంత్రము

లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి నీ కాని పనులు దీన్నిధరిస్తే తప్పక సాధింపవచ్చు. ఇది మహాప్రభావం కలది. దీని కోసం కకావికలయినవారు అవలంబించవలసిన పనులేరు. దీనివల్ల అందరు వసలనుచురు. శత్రువులు పలాయన మౌతారు. దుష్టగ్రహాల బాధలు తొలగుతవి. పరీక్షలు, వ్యాపారం, లాటరి, రేసు, వ్యాజ్యాలు, ఉద్యోగము మొదలైనవాటిల్లో జయం కలుగుతుంది. సంతానం సంపత్తు పొందవచ్చు. ఇది నిజంకాదని రుజువుచేస్తే రు 50/-ల బహుమతి యిస్తాం. ఖరీదు రాగితాయెత్తు రు 2/4, వెండిది రు 3/8, బంగారపుది రు 10/-లు. జాబులు యింగ్లీషులో వ్రాయాలి.

SARWARTH SIDHI ASHRAM,
No.11,Habibpur P.O. Kanjarsarai(Patna)

HEWLETT'S

హ్యూలెట్సు మిక్చర్
ఎల్లప్పుడు
అజీర్ణము
కడుపులోని
వ్యాధులకు
ఏవయస్సునైనను
నిరపాయకరమైనది.
70ఏండ్లకుపైగా రేరొందినది
కెమిస్టు లందరివద్దను, బజార్లలోను దొరకును.

K-23

హిందూ ధర్మాదాయముల బోర్డు

నవరణచట్టము శాసనమగుట

మద్రాసు, మార్చి 9:

మదరాసు హిందూ ధర్మాదాయముల బోర్డు సవరణచట్టమునకు గవర్నరుగారు అనుమతిదిరి. ఈ సవరణచట్టము ప్రకారము, దేవాలయ సంఘములను యెత్తివేయుట, అసిస్టెంటు కమిషనరులను నియమించుట, దేవాలయములిచ్చు సుంకము 3% వంతుకి పెంచుట అధ్యక్షులకు కొన్ని యెక్కువ అధికారము లిచ్చుట జరుగును.

నెల్లూరులో అదనపు పోలీసు

ఇంకో ఏడాది యుండును

మదరాసు, మార్చి 9:

నెల్లూరు పురమునందిప్పుడున్న అదనపు పోలీసుదళములో సగం, యీనెల 10 తేదీ నుండి యింకో ఏడాది వరకుండాలని ప్రభుత్వంవారు ఉత్తరవు చేసిరి. ఖర్చు పురజనులే భరింతురు. పురమింకను అల్లరులకు నిలయంగా నుండని ప్రభుత్వంవారి అభిప్రాయం.

రోగానంతరము శీఘ్రమైన స్వస్థతకు

రోగమునందు ప్రమాదావస్థ దాటినతరువాత, సంపూర్ణారోగ్యమును పొందుటకు రోగికి చాలకాలము పట్టును. దినదినాభివృద్ధిగా పుష్టిని, ఆరోగ్యమును రోగి పొందవలసి యుండును.

ఆరోగ్యమును, బలమును తిరిగి చేకూర్చుటకు మంచి ఆహారము తప్పక అవసరము. రోగులు ఘనరూపముగానున్న ఆహారము తీసికొనలేక, తినితినరాని అనేక ఆహారములందుకూడ అయిష్టతను చూపుచుందు, డాక్టర్లు వారికి హార్లిక్సునిత్తురు. హార్లిక్సు ఎంతో లేతగల్గియున్న యాహారమగుటచే ఎట్టి సుకుమారమైన జీర్ణకోశమైనను సులభముగా జీర్ణించుకొనగలదు; అది ఎంతో రుచిగలదగుటచే ఎట్టి సున్నితమైన ఆకలిగల వారైనను, దానిని ఇష్టముతో నుపయోగింతురు. స్వతః అది పరిపూర్ణమైన ఆహారము. సరియైనట్టిరుచి, హెచ్చుగా పుష్టికరమైనట్టియు, ఆహారము. సీరశించిన శరీరమునకు క్రొత్త టిస్యూలను నిర్మించుటకును, నూతనశక్తి నిచ్చుటకును, తప్పనిసరిగా అవసరమగు పదార్థములను హార్లిక్సు కలిగియున్నది. మీ కెమిస్టునుగాని స్టోరులో గాని హార్లిక్సుకొరకు అడుగుడు.

హార్లిక్స్ ఆరోగ్యమును శీఘ్రముగా యథాస్థితికి తెచ్చును

H. 4145

సౌత్ ఇండియా

కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లి॥

పో. బా. నెం. 182, మదరాసు.

ప్రెసిడెంట్—శ్రీ పి. ఎన్. కుమారస్వామిరాజు.

కో-ఆపరేటివు పాలిసీలవలన ప్రయోజనములు.

మీరు రొక్కపు ప్రీమియము చెల్లించుచున్న యెడల, తృప్తికరమైన వీమా రక్షణ, మంచి సేవ, నిర్దుష్టమైన హామీ చేకూరగలవు

పాలిసీలు రు 100/- మొదలు రు 10,000/-ల వరకు యివ్వబడును కాపున అవి దీర్పలను, మధ్యవర్తులవారికి గూడ అందుబాటులో నున్నవి

పండువారికి సంతోషపూర్వముగ వివరములు తెలుపబడును.

శతమూలికాదిలేహ్యము

లోహాభ్రకసిందూరము

సమస్త సుఖవ్యాధులకు రామౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరావైద్యశాల,
తాళ్లరేవు, తూర్పుగోదావరి.

గుణమేచెప్పగలదు

గర్భాశయంగానివారిణి
ఈశ్వరపార్శ్వసిమద్రాసు

హిమాలయన్ టూత్ పౌడర్



టూత్ బ్రష్టువలె బ్రష్‌తో వాడవచ్చును. దీనికి సీమసున్నం పొడి లేదు. దంతవైద్యులు ఆమోదించినది. దంతవ్యాధి, చిగుళ్లనుండి రక్తం కారుట, నోటిదుర్వాసన వగైరాలు పోగొట్టును. ప్యాకెట్లలోను, సీసాలలోను దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు.
యూనివర్సల్ యేజన్సీస్,
4, బందరు వీధి, మద్రాసు.
ఆంధ్రజిల్లా లన్నిటిలోను ఏజంట్లు కావలెను.

సత్యాగ్రహ ప్రకాశిక

ప్రతికూల సమావేశ నిషేధం

లాహోరు, మార్చి 7:—

లాహోరు పట్టణ పరిహద్దులలో ఒక నెల దాకా సత్యాగ్రహప్రకాశిక ప్రతికూల సమావేశము జరుగకూడదని జిల్లా మేజిస్ట్రేటు 144 వ సెక్షను క్రింద ఆర్డరు ఇచ్చుచు నిషేధించెను. ఇదివరకు ఏర్పాటు ప్రకారం ఈ 18, 19 వ తేదీలలో జరుగవలసి యున్నది. అ. ప్రె.

క్షమించండి:—
అంతశ్శుచికి
ఆండ్రూస్
మీ శరీరాన్ని ఆరోగ్యంగా నుంచును.

ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్టు
ఆరోగ్యకర పానీయం - బలవర్ధకనివారిణి

ఐ. జి. ఎస్. ఉద్యోగికేసు

రాజమహేంద్రవరము, మార్చి 8:— శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. గారి మీదట, ఇదివరలో రాజమండ్రి జాయింటు మేజిస్ట్రేటు కోర్టులో దెంచిక్లార్కుగా పనిచేసిన శ్రీ కె. అచ్యుత రామయ్యగారి మీదను తేబడిన కేసులో స్పెషల్ మేజిస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజయ్యగారు నేడు ముగ్గురు సాక్షులను విచారించిరి.

40 వ సాక్షి విచారణ

రామచంద్రపురం వకీలు శ్రీ బాలాంత్రపు వేంకట కృష్ణారావుగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 40 వ సాక్షిగా పరీక్షచేసిరి. గత 18 సంవత్సరములనుంచి న్యాయవాదిగా పనిచేయుచున్నానని, ప్రాసిక్యూషన్ 38 వ సాక్షి శ్రీ వెన్నేటి లక్ష్మీనారాయణగారు తమ పార్టీయనియు, సమ్మెరి దావాలో 58 రూపాయలు రాజమండ్రి సబు కలక్టరు ఆఫీసులో డిపాజిట్టుచేయబడిన సొమ్ము విషయములో తమతో సంప్రదించిరనియు, శ్రీ మైలవరపు సాంబశివరావుగారు (35 వ సాక్షి) చెక్కుపిటీషనులను పడవేసినను సొమ్ము వసూలుకాలేదనియు, యీ విషయమై శ్రీ మైలవరపు సాంబశివరావు, వారి సమస్తా కృష్ణమూర్తి గార్లతో సంప్రదించితిమనియు, తమపార్టీకి రావలసిన 58 రూపాయలకు తూర్పుగోదావరిజిల్లా కలక్టరుగారికి దావాచేసెదమని నోటీసు యిచ్చితిమనియు సాక్షి చెప్పెను తామిచ్చిన నోటీసుకు జవాబురాలేదనియు తరువాత రాజమండ్రి సబుకలక్టరుగా అప్పుడు పనిచేయుచున్న శ్రీ టి. వీరభద్రరావుగారు తమకును, తమ పార్టీకిని నోటీసు యిచ్చిరనియు, ఆ నోటీసులో జిల్లాకలక్టరగారికి పంపిన దావా నోటీసు కనిపించుటలేదనియు, తమ దగ్గరనున్న కాపీని తీసికొని రమ్మనియు నోటీసులో ప్రాసిరనియు అంతట తమ పార్టీ రామచంద్రపురం క్యాంపులో రాజమండ్రి సబుకలక్టరుగార్కి తమకుద్దరున్న దావానోటీసు కాపీని యిచ్చిరనియు సాక్షి చెప్పెను.

శ్రీ బాలాంత్రపు వెంకట్రావుగారి తూర్పుగోదావరిజిల్లా కలక్టరుగారికి ఇచ్చిన దావా నోటీసుకొని, రాజమండ్రి సబుకలక్టరుగార్కి రామచంద్రపురం మకాములో శ్రీ వెన్నేటి లక్ష్మీనారాయణగారు బాధల చేసిన కాపికాని కన్పించుట లేదనియు రాజమండ్రి సబుకలక్టరు ఆఫీసు గుమస్తా శ్రీ వెన్నేటి లక్ష్మీనారాయణగారు రిచ్చిన కాపికి కాపి తీసిరనియు, గుమస్తాగారు వ్రాసిన కాపీమీద సబుకలక్టరు వీరభద్రయ్యగారి సంతకమున్నదనియు కోర్టువారికి పబ్లికు ప్రాసిక్యూటరుగారు తెలియజేసిరి కాపికి కాపీ వ్రాసిన కాగితమును చూచి అసలుకు సరిఅయినదేమో జ్ఞాపకము చేసుకోమని చెప్పమని సాక్షిని పబ్లికు ప్రాసిక్యూటరుగారు కోరిరి.

కాపీకి కాపీవ్రాసిన కాగితము ఎవిడెన్సు ఆక్టు 139 వ సెక్షనుక్రింద కోర్టులో ఎక్జిబిట్టుచేయుటకు వీలులేదనియు, దానిని ఆధారముచేసిన మూలవాణి సాక్ష్యమును అడగరాదనియు స్వామినాథన్ గారి వకీలు శ్రీ సోమిన కామేశ్వరరావుగారు ఆక్షేపించిరి.

స్పెషలు మేజిస్ట్రేటుగారు పబ్లికుప్రాసిక్యూటరుగారి వాదనను అంగీకరించిరి.

అంతట స్వామినాథన్‌గారి వకీలు శ్రీ సోమిన కామేశ్వరరావుగారు సాక్షిని క్రాసుపరీక్షచేసిరి. దావా నోటీసులో మూలవాణిగా విన్నపములు చేయబడినవని వ్రాసిన వాక్యములో ప్రిసయిడింగు ఆఫీసరుగారికి మూలవాణిగా విన్నపము చేసినట్లు వ్రాయబడలేదని సాక్షికి కామేశ్వరరావు తెల్పగా, ప్రిసయిడింగు ఆఫీసరుకు కాక యింకెవరికి విన్నపములు చేయబడునని సాక్షి చెప్పెను. సూటు నోటీసు, దావా కాపి కన్పించుట లేదని తమ కస్వయముగా తెలియదని సాక్షి చెప్పెను తమకిచ్చిన రికార్డులో చెక్కు పిటీషను కాపీలు కాని ఎక్జిక్యూషన్ సందర్భములో పడవేసిన కౌంటర్లు కాని లేవని సాక్షి తెలిపెను. జరిమానాలు యెవరికి చెల్లించెదరని అడుగగా ఆఫీసరు ఎగుట గుమస్తాకు చెల్లించెదరని సాక్షి చెప్పెను.

తరువాత 41 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా బస్సు డ్రయివరు శ్రీ మామిడి వెంకటేశ్వర్లుగారిని పరీక్షచేసిరి.

ఈ సాక్షికి సంబంధించిన యఫ్. ఐ. ఆర్. ని చూచుటకు అనుజ్ఞనిమ్మని కోర్టువారిని స్వామినాథన్‌గారి వకీలు శ్రీసోమిన కామేశ్వరరావుగారు కోరిరి. ఈ యఫ్. ఐ. ఆర్. కనిపించుటలేదని పబ్లికు ప్రాసిక్యూటరుగారు చెప్పిరి.

2½ సం॥ క్రిందట తాము కొల్లు నరసింహారావుగారి బస్సుమీద డ్రయివరుగానుంటిమనియు, వారిబస్సు రాజమండ్రినుంచి గొప్పిరేవు పోవుచుండెడిదనియు, అందు సోమయాజులుగారు, వారితో వకస్త్రీ రాజమండ్రి సబుకలక్టరుగారి బంధువులమని చెప్పి కేవు యివ్వకుండగనే రెండు మూడుసార్లు ప్రయాణము చేసిరనియు, యీ విషయమై తమ యజమానితో చెప్పగా ఎవ్వరివద్దనైనను సరే కేవు ఖచితముగా వసూలుచేయమని చెప్పెననియు, ఇంకొక పర్యాయము సోమయాజులుగారును, వారితో వకస్త్రీయు తమ బస్సుమీద తిరిగి ప్రయాణముచేసిరనియు, వారిదగ్గర కేవు నిమిత్తమాటముగా వసూలు చేసితిమనియు, సోమయాజులుగారు, ఆస్త్రీ జేసురుపాడు రేవువద్ద దిగిపోయిరనియు, సోమయాజులుగారు తమ బస్సునెంబరును వ్రాసికొనిరనియు సాక్షి చెప్పెను.

తరువాత మూడురోజులకు తమ బస్సు గొప్పిరేవుకుంచి రాజమండ్రి వచ్చుచుండగా సబుకలక్టరు స్వామినాథన్‌గారు ఆపిరనియు, బస్సులో రెండు టికెట్టు నియమించు సంఖ్యకన్న ఎక్కువ వుండెననియు, తమ జేబులో నుండి మనీపర్సును స్వామినాథన్‌గారు తీసికొనిరనియు, అందు ఇరువది రూపాయలుండెననియు, సబుకలక్టరు లైసెన్సుకూడ తీసికొనిరనియు, యజమానికి జరిగిన వృత్తాంతము నంతను రిపోర్టు చేసితిమనియు సాక్షి చెప్పెను మూడు రోజులు తరువాత తమయజమాని లైసెన్సును తీసికొని వచ్చి తమకు యిచ్చిరనియు, తమపై కేసును పెట్టలేదనియు, జరిమానాను విధింపలేదనియు సాక్షి చెప్పెను.

41 వ సాక్షి సాక్ష్యము యీ కేసుతో ఏమి సంబంధము లేనిదని స్వామినాథన్‌గారి వకీలు శ్రీ సోమిన కామేశ్వరరావుగారు తెల్పిరి చార్జిషీటు ప్రకారము జరిమానా సొమ్ము పదిహేడు రూపాయలు ముద్దాయిలు అపహరించెనని చేరము. 41 వ సాక్షి సొమ్ము విచారించలేదనియు, జరిమానా విధింపలేదనియు తెల్పుచున్నాడు. ఈ సందర్భములో 17 రూపాయలు ముద్దాయిలు అపహరించెననెడి చేరమున ప్రాసిక్యూషన్ వారు వదులుకొనిరాయని కామేశ్వరరావుగారు ప్రశ్నించిరి. సొమ్ము అపహరించినందులకు, కొట్రకు, అక్కౌంటు బుక్కులు తారుమారు చేసినందులకు ముద్దాయిలపై కేసుఅనియు, చార్జిషీటులో అన్ని విషయములు తెలుపబడెననియు, ఇరువది రూపాయలలో 17 రూపాయలన్నవనియు 41 వ సాక్షి సాక్ష్యము అసంగతము కాదనియు, అవసరమైన సాక్ష్యమేయనియు పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారు తెల్పిరి.

చార్జిషీటులో వకవిషయము స్పష్టముగాలేదనియు, దానిని చార్జిషీటు అనుటకు ఎట్లో తెలియుదనియు శ్రీ సోమిన కామేశ్వరరావుగారు నడిచిరి.

అంతట స్పెషలు మేజిస్ట్రేటుగారు పబ్లికు ప్రాసిక్యూటరుగారి వాదనను అంగీకరించిరి.

క్రాసుపరీక్షలో ఎన్నిటికొట్లు అమ్మినది, ఎంత సొమ్ము వసూలు అయినది చూపలేకపోతిమకు అక్కౌంటు బుక్కులులేవనియు, తమ అన్నగారు పోలీసు కనిస్టేబులనియు, రాజమండ్రి సర్కిలు ఇనిస్పెక్టరగారి కారుమీద వుండుననియు, వారికారు కడుగుచుండుననియు సాక్షి చెప్పెను సర్కిలు ఇనిస్పెక్టరుగారి పేరు తమకు తెలియదని సాక్షి చెప్పెను సర్కిలు ఇనిస్పెక్టరుగారి పేరు కామేశ్వరరావుగారు కాదాయని అడుగ తమకు తెలియదని సాక్షి చెప్పెను. ఈ ఓవర్ లోడింగు కేసు సందర్భములో రివిన్యూబోర్డు మెంబరు శ్రీ స్టువర్టుగారు తమ్మును విచారించిరని సాక్షి చెప్పెను.

ప్రాసిక్యూషన్ పక్షమున 42 వ సాక్షిగా, బస్సు యజమాని శ్రీ కొల్లు నరసింహారావుగారిని పరీక్షచేసిరి. ఓవర్‌లోడింగు సందర్భమున 41 సాక్షి తమకు తెల్పిన సంగతులను సాక్షి చెప్పెను.

క్రాసుపరీక్షలో తమకు అక్కౌంటు బుక్కులులేవనియు, లైసెన్సును తిరిగి తీసికొనివచ్చిన తరువాత మనీపర్సు విషయమై ప్రయత్నించలేదనియు, రెండవ ముద్దాయికి. అచ్యుతరామయ్యగారి సూచనపైని కేసును పెట్టెదరేమో యని భయపడి వూరుకొంటిమనియు సాక్షి చెప్పెను. రాజమండ్రి ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు మోహబుల్లాగారి దగ్గర తమ డ్రయివరు దగ్గర స్వామినాథనుగారు తీసికొనిన సొమ్ము మూడు రూపాయలకు తక్కువని చెప్పలేదా యని అడుగ అట్లు చెప్పలేదని సాక్షి చెప్పెను.

తరువాత రెండవ ముద్దాయి సాక్షిని క్రాసుపరీక్ష చేయుటకు ప్రారంభించెను. సోమయాజులుగారు, వారితో వచ్చెడి ఆడమనిషి, జేసురుపాడురేవు మొదలగు విషయములను రెండవ ముద్దాయి అడుగుటకు ప్రారంభించెను.

స్వామినాథన్‌గారి వకీలు శ్రీ సోమిన కామేశ్వరరావుగారు మాట్లాడుచు రెండవ ముద్దాయి ప్రాసిక్యూషన్‌వారు మరచిపోయిన విషయములను పూర్తిచేయుచున్నాడనియు, ఫీఫ్ లో సాక్షి సోమయాజులు, ఆడమనిషినిగురించి చెప్పలేదనియు, రెండవముద్దాయి, ప్రాసిక్యూషన్ వకటనియు, రెండవముద్దాయి కె. అచ్యుతరామయ్యగారి కన్ఫెషన్ స్టేటుమెంటును బలపరచుటకు తక్కిన సాక్ష్యములను ఉపయోగించుచున్నారనియు, అందుచేత న్యాయము జరుగుటకు రెండవముద్దాయి మొదట క్రాసుపరీక్షచేయవలెననియు, తరువాత బగటవ ముద్దాయిపక్షమున క్రాసుపరీక్షచేయుట న్యాయమనియు కోర్టువారికి తెలియజేసిరి.

ప్రాసిక్యూషన్‌వారు యిద్దరు ముద్దాయిలను ప్రాసిక్యూటు చేయుచున్నారనియు, రెండవముద్దాయిమీద ఆధారపడియుండలేదనియు పబ్లికు ప్రాసిక్యూటరుగారు తెల్పిరి.

కె॥ శే॥ పల్లపోతు సుబ్బారావుగారు

బందరు, మార్చి 9:—పల్లపోతు సుబ్బారావుగారు కైసమిల్లుయజమాని, బాంకరుదాతలు, నేటి వుదయం, వారి 54 వ ఏట మరణించిరి. భార్య, ఒక కుమార్తె, అనేకమంది మిత్రులు, బంధువులు విచారించుచున్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్సకై వచ్చి వారి వంటరచ్చినవారుండుటకుగాను ఒక సత్రమును నిర్మించుటకు 20,000 రూపాయలున్నూ ఆ సత్రం పోషణకు 10 ఎకరముల భూమిని, పాత్ర సామగ్రి నిమిత్తం మరో 2000 రూపాయలున్నూ ఇచ్చిరి. పురజెడ్డలు, పిన్నలు అంతవచ్చి మనుకుగల గౌరవమును ప్రకటించిరి.

బస్ ప్రయాణంపై ఆంక్ష

1 వ పేజీ తరువాయి 6

జిల్లా ట్రాఫిక్ బోర్డు నిమేషపు టుత్తరువులను అమలు జరుపడానికి నిశ్చయించింది. ఈ ఉత్తరువుల విషయమై ఫిబ్రవరి 29 వ తేదీన బోర్డువారు తీర్మానించారు.

కాంట్రాక్టు పద్ధతిపై కిసాన్ సభకు కిరాయిబండ్లు (బస్సులుకూడా ఇందులో చేరినవి) ఏవీ ప్రయాణీకులను తీసుకపోకుండు బండ్లు ఆ పద్ధతిప్రకారం నడిస్తే మామూలు ప్రయాణీకులకు ఇబ్బంది కలుగుతుందని ట్రాఫిక్ బోర్డువారు అభిప్రాయపడినందువల్ల పై నిషేధపు టుత్తర్వుచేయబడినదని తెలుస్తున్నది.

ఈ వేళ సాయంత్రం ఆస్టాండ్ వద్ద ధర్నా ఆరంభమైనది. ప్రయాణీకులను పరీక్షించే నిమిత్తం పోలీసు దళాన్ నిలబడివున్నాడు. అధికార్ల అనుమతి పొందినవారికే బస్‌కంట్రాక్టుటికెట్టు ఇస్తున్నారు కిసాన్ సభలో పాల్గొనమని సంతృప్తికరమైన హామీ యిచ్చిన వారికే అనుమతి లభ్యమవుతుంది. స్వ. ఖ.

అధ్యక్షుడు ఈ రేగింపుకు సరతులు

విజయవాడ, మార్చి 8:— కిసాన్ మహాసభాధ్యక్షులు ఊరేగింపు నెల్లవలసిన మార్గమును పోలీసులు, సమావేశకర్తలతో ఆలోచించి నిర్ణయించి యున్నారు. కిసాన్ సభకు వెళ్లదలచువారు బస్సులలో కూడా ప్రయాణం చేయరాదని జిల్లా అధికారులు నిషేధించియున్నారు.

అఖిలభారత కిసాన్ సమావేశము సందర్భమున ఒక వ్యవసాయ ప్రదర్శనము, పశుప్రదర్శనముల పోటీలు కూడా జరుగును. సినిమాయటురప్యా చిలనచిత్రాలు కూడా ప్రదర్శింపబడును.

గుంపులు గుంపులుగా ప్రజలు గ్రామాల నుండి ఎద్దులబండ్లలోను కాలవలలోను విజయవాడకు అఖిలభారత కిసాన్ మహాసభకు హాజరగుటకుగాను చేరుకొంటున్నారు. సుమారు ఒక లక్షజనం రావచ్చునని ఎంచబడుచున్నది. సుమారు 28 ఎకరముల విస్తీర్ణమునకు ఒక బ్రహ్మాండమైన పందిరి నిర్మింపబడియున్నది.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 9:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గడ్డంగులు) క్రొత్తకం మెషిన్‌పప్పు కి॥ మదరాసువెల రు. 75-0-0: ఆఫీసువెల 75-2 0 లు 76-0-0 వేరుసెనగ తూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహ 180-0-0 181-0-0: పెంకాయనూనె 38 పౌనుగం డబ్బా 1 కి 19-9-9: కొబ్బరికాయలు (ఏలోసు రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండు రకం కొరదాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం స్టాకులేదు.

దక్కెర: కాన్పూరు 48-3-3. 49-8-3.

బంగారు, వెండి: నవరసు 1-కి (దోకు దర) రు.49-1-6: నవరసు 1 కి (చిల్లరధర) 49-2-6: పెట్లా బంగారు తులం 71-6-0: గోల్డు మూసా రు॥ 1 కి 70-14-0: పీసువెండి తులము 100 కి (రెడి) 127-2-0: తులంవెండి 1 కి 1-4-6.

ధాన్యపు ధరలు: పంజాబు సెనగలు 215 32-14-3: పంజాబు సెనగపప్పు 215 37-4-3. కందులు 205 పౌ॥ 32-0-9: ఉడదులు 225 పౌ॥ 32-0-9.

బొంబయి ధరలు

బొంబయి, మార్చి 9:—

	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
వెండి హాజరు	127-0	127-2
"నెటిల్మెంటుబట్టువాడా	123-4	123-2
బంగారు హాజరు	71-0-6	71-0-0
"నెటిల్మెంటుబట్టువాడా	70-14-6	70-15
నవరసు	49-0	49 3

న్యూయార్కు వస్తు మార్కెటు

న్యూయార్కు, మార్చి 8:—

న్యూయార్కు వస్తు: మార్చి 21·01/21·01: మే 20·54/20·54: జూలై 19·96/19·96: అక్టోబరు 19·43/19·43: డిసెంబరు 19·23: 19 24 జనవరి 19·16/19·16 మిడ్లింగ్ హాజరు 21·52 మేనెల (గరిష్టధర) 20-57 (కనిష్టధర) 20-50

మేనెల వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20·50
నిన్న "	20·41
నేటి ముగింపు వెల	20·54
నిన్న "	20·49

శ్రీ సోమిన కామేశ్వరరావుగారు లేవదీసిన పాయింటుపై లేపు పూర్తిగా ఆర్డరు మెంటులను వినెదరని స్పెషలుమేజిస్ట్రేటుగారు చెప్పిరి.

తరువాత రెండవముద్దాయి సాక్షిని క్రాసుపరీక్ష చేసెను.

అంతటితో విచారణ నేటికి ముగిసెను. (స్వ. వి.)

వెప్పును గురించి
ఒక సుప్రసిద్ధ వైద్యుని అభిప్రాయం

డాక్టర్ గోర్డన్ స్టేబిన్స్, యం. డి., బి. యస్., ఆర్. యస్. గారుక్రిమి సంహారకమైన ఈ వెప్పును స్వయముగా వాడి, యిట్లు వ్రాయుచున్నారు:—

"దగ్గులను పోగొట్టుటకు, గొంతును సడలపరిచి రొమ్ముపడిశెము పోగొట్టుటకు వెప్పు శ్రేష్ఠమయిన ఔషధము."

వెప్పు మీనోటిలో కరిగి, గొప్ప ఔషధసారమును పుట్టించును. అది మీ శ్వాసతో కలిసి ఉబిరితిత్తులలోకెళ్లగానే పోబడును. ఈవిధముగ వెప్పు, విషక్రిములను రూపుమాపి, గొంతునొప్పిని పోగొట్టి దగ్గు, శ్వాసకాసలు మొదలగునవి రాకుండ రక్షణ నొసగును.

ఏజంట్లు.
మెర్సు థాబా & కో, పి. టి. మద్రాసు.

వెప్పును సేవింపుడు.

PEPS
విషనివారకమగు ఆఘ్రాణ గుళికలు.

రాళ్లువేసిన గొప్పరకం ఫ్యాన్సీ రిస్టువాచీలు

ఆధునికమయిన డిజైనులుగల రిస్టువాచీలు. కొత్తగా దిగుమతిచేసినవి. దృఢమయిన నిర్మాణం. ప్రతి గడియారమునకు, రాళ్లు లివర్ మెషినరి అమర్చబడినది. అన్నియు స్విస్ తయారీవి - కాలము సరిగా చూపును. ప్రతి గడియారానికి 5 సం॥లు గ్యారంటీ.

నెం 555

క్రోమియం కేసు	...	రూ 25
పీలురంగు కేసు	..	రూ 27
రోల్డుగోల్డు స్టీలెడ్	...	రూ 29

నెం 556

క్రోమియం కేసు	....	28
పీలురంగు కేసు	..	32
రోల్డుగోల్డు స్టీలెడ్	..	38



నెం 557

క్రోమియం కేసు	...	రూ 27
పీలురంగు కేసు	...	రూ 30
రోల్డుగోల్డు స్టీలెడ్	...	రూ 40
పీలురంగు	..	రూ 45



నెం 558

క్రోమియం కేసు	..	30
రోల్డుగోల్డు (10 సం॥ గ్యారంటీ)		48
స్టీలెడ్ క్రోమియం కేసు	.	45
రోల్డుగోల్డు స్టీలెడ్	.	60

పోస్టేజి ప్యాకింగు అ. 10 ఏ రెండు గడియారాలైన ఒకేసారి ఆర్డరుయిస్తే పోస్టేజి ప్యాకింగు మిచరము. రు 100/-లు గాని అంతకుమైనగాని ఆర్డర్లకు 6¼% రిబేటు. రు 100/-లకు పైబడిన ఆర్డర్లకు రు 10/-లు అడ్వాన్సు పంపవలెను.

CALCUTTA CLOCK CO. (Sec. 396)
Post Box No. 12203, CALCUTTA.

పోడిమితో సరియైన
బిడ్డలకు
ఆహారము

నాన్‌సైన్ గ్లాక్సో

వర్తకులందరివద్ద దొరకును.

కేరళ వాష్ వెల్

సబ్బుతో గుడ్డలు వుతుక్కొని అదాచేసుకోండి

వాష్‌వెల్ ఏవిధంగా వుపయోగించి అదాచేస్తుందో చూడండి:

కొంచెం వాష్‌వెల్‌తో గుడ్డతే నురుగు పుష్కలంగా కస్తుంది. కొంచెం సబ్బు చాలును — అందుచేత సబ్బులో అదా అవుతుంది.

దానినురుగుతో ఉతికినగుడ్డలు చాలకాలం మన్నుతవి - అందుచేత గుడ్డలలో అదా.

వాష్‌వెల్ నురుగుతో గుడ్డలు శీఘ్రంగా తెల్లబడి పరిశుభ్రంగా వుంటవి — ఈవిధంగా కాలంలో అదా అవుతుంది.

దానినురుగు గుడ్డల్లోవున్న మురికినంతా సులభంగా లాగివేస్తుంది—అందుచేత కాయకష్టం తగ్గుతుంది.

వాష్‌వెల్ సరళమైన ఖరీదులో కొరకు గుడ్డలసబ్బు—అందుచేత ఖరీదులో అదా అవుతుంది.

తయారు చేసింది.
కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.
K. S. I.

మూడు పైన 8-వ వారము

క్రౌన్ టాకీస్ - కాకినాడ.
మహాలక్ష్మి టాకీస్ - అమలాపురం.
5-3-1944 నుండి
మనోరంజన్ టాకీస్ - గన్నవరము.

ఉచితం! ఉచితం!! ఉచితం!!!



అమెరికన్ తయారింపు మాదిరిగా ఆరుగుళ్ల ఆటోమెటిక్ రివాల్వర్లు యిక్కడతయారు చేయబడుచున్నవి. ఈ పిస్టలు బరువు షుమారు 15 ఔ॥ లు. 10" పొడవు. దొంగలు, మృగములకు తప్పక భయము కలిగించును.

దీనితోపాటు శ్రేష్ఠమైనకారు, ఆయిలు, 25 గుండ్లు, 3 తుటాల న్యూగోల్డు, రెండు బొంబాయి ఫ్యాషను న్యూగోల్డు ఉంగరాలు, ఒక రహస్యపు ఫోటో సెట్టు, వివరములు ఉచితముగా పంపబడును. మాదిరికి 15 అణాల స్టాంపులు పంపుడు.

Sole Agents: 5(2-56)
AMERICAN PISTOL CO.,
(A. P.) HALQA No. 22. AMRITSAR. (Pb.)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.